




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :31 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ సోమవారం- 03 - నవంబర్- 2025


## మైక్రోసాఫ్ట్ లో కొత్త ఉద్యోగాలు... సత్య నాదెళ్ల కీలక ప్రకటన




2

- గతేడాది భారీగా ఉద్యోగులను తొలగించిన మైక్రోసాఫ్ట్
- మళ్లీ నియామకాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న సంస్థ
- ఈసారి పూర్తిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పైనే ఫోకస్
- తమ ఉద్యోగుల సంఖ్య పెంచుతామని ప్రకటించిన సీఈవో సత్య నాదెళ్ల
- ఏఐతో తక్కువ మందితో ఎక్కువ పని సాధిస్తామని వెల్లడి

## ఇస్రో మరో భారీ ప్రయోగం.. నింగిలోకి 'బాహుబలి' రాకెట్!



2

- శ్రీహరికోట నుంచి నేడు ఇస్రో కీలక ప్రయోగం
- భారత గడ్డపై నుంచి అత్యంత బరువైన ఉపగ్రహ ప్రయోగమిది
- 'బాహుబలి' ఎల్వీఎమ్3-ఎమ్5 రాకెట్ ద్వారా ప్రయోగం
- సాయంత్రం 5.26 గంటలకు నింగిలోకి దూసుకెళ్లనున్న రాకెట్
- 4,410 కిలోల బరువున్న కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎమ్ఎస్-03

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి



2

- మృతుల్లో 8 మంది మైనర్లు, ఇద్దరు గర్భిణీలు.. మరో 12 మందికి తీవ్ర గాయాలు
- హెర్మోసిల్లోలోని వాల్డో సూపర్ మార్కెట్లో ఘోరం
- పేలుడు ధాటికి ఎగిసిపడ్డ మంటలు.. ఒక కారు దగ్ధం

## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు



వ్యక్తిగత పర్యటన కోసం లండన్ వెళ్లిన సీఎం చంద్రబాబు దంపతులు

లండన్‌లో తెలుగు కుటుంబాల నుంచి ఘన స్వాగతం

నారా భువనేశ్వరికి ఒకే వేదికపై రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు

సామాజిక సేవకురాలుగా 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డు

హెరిటేజ్ ఫుడ్స్‌కు 'గోల్డెన్ పీకాక్' పురస్కారం

ఎల్లుండి ఐఓడీ సంస్థ నుంచి అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి లండన్ చేరుకున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ వెళ్లిన చంద్రబాబు దంపతులకు మిగతా.. 2లో

# వైసీపీ డ్రగ్ దొంగలు మరోసారి దొరికారు

- విశాఖలో వెలుగు చూసిన ఎల్ఎస్‌డీ డ్రగ్స్ రాకెట్
- దురంతో ఎక్స్‌ప్రెస్‌లో 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్‌తో పట్టుబడ్డ యువకుడు
- వైసీపీ విద్యార్థి విభాగం నేత కొండారెడ్డి కోసం డ్రగ్స్ సరఫరా
- కొండారెడ్డిని అదుపులోకి తీసుకున్న ఈగల్ టీం, టాస్క్ ఫోర్స్
- యువతను డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్నారంటూ వైసీపీపై మంత్రి అచ్చెన్న ఫైర్
- వైసీపీ సమాజానికి ప్రమాదకరమన్న మంత్రి అచ్చెన్నాయుడు



బెంగళూరు నుంచి విశాఖపట్నానికి అక్రమంగా తరలిస్తున్న ఎల్ఎస్‌డీ (లైసెర్జిక్ యాసిడ్ డైఇథైలమైడ్) డ్రగ్స్‌ను ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందిస్తూ వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. వైసీపీ డ్రగ్స్ దొంగలు మరోసారి దొరికారంటూ ధ్వజమెత్తారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ, రాష్ట్ర ప్రభుత్వం క్యాంపెయిన్ ఉద్యమంలా చేపట్టి యువతని రక్షిస్తుంటే, వైసీపీ పార్టీ మాత్రం, యువతని డ్రగ్స్‌కి బానిసలుగా మార్చటానికి, అన్ని ప్రయత్నాలు చేస్తోంది.. కానీ ఈగల్ టీం వాళ్ళకు చెక్ పెడుతోంది. బెంగళూరు నుంచి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలులో విశాఖపట్నానికి వస్తుండగా, చరణ్ అనే వ్యక్తిని ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ కలిసి పట్టుకున్నాయి. అతని వద్ద నుంచి 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్ స్వాధీనం చేసుకున్నారు. విచారణలో, ఈ స్ట్రిప్స్‌ను వైసీపీ స్టూడెంట్ విం?గ్ అధ్యక్షుడు కొండారెడ్డి కోసం తీసుకువస్తున్నట్టు వెల్లడైంది. అనంతరం కొండారెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువతని డ్రగ్స్ బానిసలుగా మార్చటానికి, వైసీపీ విద్యార్థి విభాగం నేతలే రంగంలోకి దిగటంతో, ఆ పార్టీ సమాజానికి ఎంత ప్రమాదకరమో అర్థమవుతుంది" అంటూ అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

2లో




## పన్నులు తగ్గినా పెరిగిన ఏపీ జీఎస్‌టీ ఆదాయం.. అక్టోబర్‌లో 8.77శాతం వృద్ధి

- నికరంగా రూ.3,021 కోట్లకు చేరిన ఆదాయం
- డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధస్సుతో పన్ను ఎగవేతలకు చెక్
- అన్ని విభాగాల్లో కలిపి ప్రభుత్వానికి రూ.4,458 కోట్ల రాబడి
- ప్రభుత్వ సమర్థ పాలనే కారణమన్న పన్నుల శాఖ కమిషనర్ బాబు ఏ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు ఆశాజనకమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025 అక్టోబర్ నెలకు గాను నికర జీఎస్టీ వసూళ్లలో 8.77 శాతం పెరుగుదల కనిపించింది. వినియోగ వస్తువులు మిగతా.. 2లో

## హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



పేదోళ్ల ఇండ్లు తప్ప పెద్దోళ్ల భవంతులు కూల్చే ధైర్యం లేదన్న కేటీఆర్

పెద్దలకో న్యాయం పేదోళ్లకో న్యాయమని ఆరోపణ

పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు.. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకో న్యాయం, పెద్దోళ్లకో న్యాయమనే రీతిలో పని చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో మిగతా.. 2లో

# ప్రతిష్ఠాత్మక పోరు

## : జూబ్లీహిల్స్‌లో విజయం కోసం సీఎం రేవంత్ రెడ్డి యుద్ధ వ్యూహం

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతను పెంచుతోంది.
- గెలుపు కోసం మూడు పార్టీలు పోటీ పడుతున్న నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు.
- సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఇన్‌చార్జిలతో లంచ్ మీట్ అనంతరం సమీక్ష నిర్వహించారు.
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ స్థానాన్ని గెలిచి తీరాల్సిందేనని నేతలకు స్పష్టం చేశారు.

2లో



ప్రస్తుత తెలంగాణ రాజకీయాల్లో అత్యంత వేడిగా మారిన అంశం ఏదైనా ఉందంటే అది నిస్సందేహంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక. ఈ స్థానం రాష్ట్రంలో అధికార పార్టీకి, ప్రతిపక్షాలకు ప్రతిష్ఠాత్మక పరీక్షగా మారింది. ముఖ్యంగా, మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ఈ పోరులో తమ అధికార బలాన్ని, ప్రజాదరణను నిరూపించుకోవడానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి.

## మంత్రివర్గంలో మన వాటా మనకు దక్కాల్సిందే



2

- బీసీ జేఏసీ నాయకత్వంపై ఎంపీ ఈటల సంచలన వ్యాఖ్యలు
- డబ్బులతో సీట్లు కొనుక్కున్న వారి వల్ల నాణ్యత కోల్పోతున్నాం తప్ప రిజర్వేషన్ల వల్ల కాదని ఈటల
- 30 ఏళ్లుగా జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమం అణిచి వేసే అధికారం ఎవరికీ లేదు
- రిజర్వేషన్ల సాధనతో పాటు బీసీ జేఏసీ మరో పని చేయాలని ఈటల

: బీసీ జేఏసీ పొలిటికల్ లీడర్ నాయకత్వంలో ఉండకూడదని, నిక్కచ్చిగా నడిపేవారు నాయకత్వం వహించాలని మల్కాజిగిరి ఎంపీ మిగతా.. 2లో

## భారత్ 'త్రిశూల్' విన్యాసాలకు పోటీగా పాక్ ఫైరింగ్ డ్రిల్!



2

భారత సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత్ త్రివిధ దళాలతో కలిసి నిర్వహిస్తున్న 'త్రిశూల్' సైనిక విన్యాసాలకు పోటీగా పాకిస్థాన్ కూడా అదే ప్రాంతంలో ఫైరింగ్ ఎక్సర్‌సైజ్ కోసం నావికాదళ హెచ్చరిక జారీ చేసింది. సర్ క్రీక్ సమీపంలో భారత్ ఎంచుకున్న సముద్ర ప్రాంతంలోనే పాక్ ఈ హెచ్చరికలు మిగతా.. 2లో

# ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాక్, కాంగ్రెస్ కోలుకోలేకపోయాయి

## జంగిల్ రాజ్ వాళ్లకు దారుణమైన ఫలితం రాబోతోంది'

- అర్రా అసెంబ్లీ స్థానంలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు

2లో

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌నూ కాంగ్రెస్ పార్టీ అవమానించిందని మోదీ ధ్వజమెత్తారు.

తేజస్వి యాదవ్‌ను ప్రతిపక్ష కూటమి సీఎం అభ్యర్థిగా గుర్తించేందుకు కాంగ్రెస్ అస్సలు అంగీకరించలేదు

వికసిత బిహార్ సాకారం దిశగా అడుగులు పడతాయనే నమ్మకం నాకుంది

దేశ భద్రతకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది

పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అంతం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాం



: ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్ రెండూ ఇప్పటిదాకా కోలుకోలేక పోయాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధ్వజమెత్తారు. పాకిస్థాన్‌లో ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న వేళ, భారత్‌లో కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకులు నిద్రలేని రాత్రులను గడిపారని ఆయన ఆరోపించారు.




2

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

- తమిళనాడులో తీవ్రమవుతున్న రాజకీయ వివాదం
- కరూర్ తొక్కిసలాట ఘటనపై నటుడు విజయ్‌పై ఉదయనిధి ఫైర్
- 41 మంది మృతికి విజయే ప్రధాన బాధ్యుడంటూ పరోక్ష ఆరోపణలు
- ఈ ఘటనపై ఇప్పటికే కొనసాగుతున్న సీబీఐ విచారణ
- విజయ్‌ను నియంత్రించేందుకే బీజేపీ కుట్ర అని డీఎంకే విమర్శ

## ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు : జోగి రమేశ్ అరెస్టుపై జగన్ స్పందన



2లో

- నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్ట్
- చంద్రబాబుపై ధ్వజమెత్తిన జగన్
- ప్రజల దృష్టి మళ్లించేందుకే కుట్రలకు పాల్పడుతున్నారంటూ విమర్శలు
- సిట్ విచారణ ఒక బూటకం అని ఆరోపణ

## మైక్రోసాఫ్ట్ లో కొత్త ఉద్యోగాలు... సత్య నాదెళ్ల కీలక ప్రకటన

గతేడాది వేలాది ఉద్యోగాల కోతలు చేపట్టిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఇప్పుడు మళ్లీ నియామకాలకు సిద్ధమవుతోంది. అయితే ఈసారి నియామక ప్రక్రియలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) నైపుణ్యాలు ఉన్నవారికే పెద్దపీట వేయనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇన్వెస్టర్ బ్రాడ్ గెర్స్టనర్‌తో జరిగిన బీజీ2 పాడ్‌కాస్ట్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఈ విషయాలను వెల్లడించారు. భవిష్యత్తులో తమ ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ నియామకాలు 'స్మార్టర్, మోర్ లెవరేజ్' పద్ధతిలో ఉంటాయని, ఏఐ సాంకేతికత దీనికి చోదకశక్తిగా నిలుస్తుందని తెలిపారు. 2025 జూన్ చివరి నాటికి మైక్రోసాఫ్ట్‌లో సుమారు 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. గతంలో దాదాపు 15,000 మందికి పైగా ఉద్యోగులను తొలగించినప్పటికీ, ఉద్యోగుల సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. దీనికి భిన్నంగా, ఏఐ బూమ్ రాకముందు 2022లో కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 22 శాతం పెంచుకుంది. మైక్రోసాఫ్ట్ తన దృష్టిని ఏఐ మౌలిక సదుపాయాలు, భాగస్వామ్యాలు, మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్ వంటి టూల్స్‌పై పెట్టుబడులు పెట్టడం వల్ల నియామకాలు వేగం తగ్గింది. ఇప్పుడు భారీగా నియామకాలు చేపట్టే దశ ముగిసిందని, 'టార్గెటెడ్ స్కేలింగ్' దశ ప్రారంభమైందని నాదెళ్ల వివరించారు. ఏఐ సహాయంతో చిన్న బృందాలు కూడా అద్భుతమైన ఫలితాలు సాధించగలవని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యోగులు చేసే ప్రతి పనిలో ఏఐ వినియోగం తప్పనిసరి అని, ఇది ఒక 'అన్‌లెర్నింగ్, లెర్నింగ్' ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. డిమాండ్‌కు తగినట్టు నియామకాలు చేపట్టలేని పరిస్థితుల్లో, తమ కంపెనీ ఫైబర్ నెట్‌వర్క్ కార్యకలాపాలను నిర్వహించడానికి ఎగ్జిక్యూటివ్ ఏఐ ఏజెంట్లను ఎలా ఉపయోగించారో ఆయన ఉదహరించారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది జూలైలో మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగులలో 4 శాతం, అంటే సుమారు 9,000 మందిని తొలగించిందని పలు నివేదికలు వచ్చాయి. ఈ కోతలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగంపై తీవ్ర ప్రభావం చూపాయి. వ్యూహాత్మక వృద్ధి రంగాలపై దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్‌బాక్స్ హెడ్ ఫిల్ స్పెన్సర్ తెలిపారు.

## ఇస్రో మరో భారీ ప్రయోగం.. నింగిలోకి 'బాహుబలి' రాకెట్!

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో చారిత్రక ప్రయోగానికి సిద్ధమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నేడు సాయంత్రం అత్యంత బరువైన కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎమ్ఎస్-03ను ప్రయోగించనుంది. భారత గడ్డపై నుంచి ప్రయోగిస్తున్న ఉపగ్రహాల్లో ఇదే అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ సజావుగా కొనసాగుతోంది. మొత్తం 4,410 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని 'బాహుబలి' అని పిలిచే ఎల్వీఎమ్3-ఎమ్5 రాకెట్ ద్వారా భూస్థిర బదిలీ కక్ష్య లోకి ప్రవేశపెట్టనున్నారు. నేటి సాయంత్రం సరిగ్గా 5.26 గంటలకు రెండో ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ రాకెట్‌ను జీఎస్ఎల్వీ మార్క్-3గా కూడా పిలుస్తారు. సీఎమ్ఎస్-03 ఒక మల్టీ-బ్యాండ్ కమ్యూనికేషన్ ఉపగ్రహం. ఇది భారత భూభాగంతో పాటు విస్తారమైన సముద్ర ప్రాంతాలకు కమ్యూనికేషన్ సేవలను అందిస్తుంది. అయితే, దీనిని సైనిక నిఘా అవసరాల కోసం కూడా ఉపయోగించవచ్చనే అంచనాలున్నప్పటికీ, ఇస్రో ఈ విషయంపై అధికారికంగా స్పందించలేదు. ఇప్పటివరకు ఇస్రో ప్రయోగించిన అత్యంత బరువైన ఉపగ్రహం 5,854 కిలోల జీశాట్-11. అయితే, దానిని 2018లో ఫ్రెంచ్ గయానా నుంచి విదేశీ రాకెట్ ద్వారా ప్రయోగించారు. కానీ, పూర్తిగా స్వదేశీ గడ్డపై నుంచి ప్రయోగిస్తున్న వాటిలో మాత్రం సీఎమ్ఎస్-03నే అత్యంత బరువైనది. 4,000 కిలోల బరువైన ఉపగ్రహాలను సైతం మోసుకెళ్లే సామర్థ్యమున్న ఎల్వీఎమ్3 రాకెట్‌తో ఇస్రో పూర్తి స్వయంసమృద్ధి సాధించింది. గతేడాది చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతంగా నింగిలోకి మోసుకెళ్లింది కూడా ఇదే ఎల్వీఎమ్3 రాకెట్. ఈ రాకెట్ ద్వారా చేపడుతున్న ఐదో ఆపరేషనల్ ఫ్లైట్ ఇది. ప్రస్తుతం రాకెట్‌ను ప్రయోగ వేదికపైకి చేర్చి, అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి.

## మెక్సికో సూపర్ మార్కెట్లో పేలుడు.. 23 మంది మృతి

మెక్సికోలోని హెర్మోసిల్లో సిటీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. స్థానిక సూపర్ మార్కెట్లో శనివారం బాంబు పేలింది. దీంతో సూపర్ మార్కెట్ భవనంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ దుర్ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారులు తెలిపారు. మృతుల్లో ఎనిమిది మంది మైనర్లు, ఇద్దరు గర్భిణీలు సహా పలువురు వృద్ధులు ఉన్నట్లు పేర్కొన్నారు. మరో పన్నెండు మందికి తీవ్ర గాయాలయ్యాయని వివరించారు. సూపర్ మార్కెట్లో ఎగిసిపడ్డ మంటలు విస్తరించడంతో బిల్డింగ్ ముందున్న పార్కింగ్ ప్లేస్ లోని ఓ కారు దగ్ధమైంది. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ దుర్ఘటనపై సోనోరా రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో స్పందించారు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ వీడియోలో మాట్లాడుతూ.. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రమాద ఘటన తనను కలచివేసిందని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు ఆమె తన సానుభూతిని వ్యక్తం చేశారు.

## పన్నులు తగ్గినా పెరిగిన ఏపీ జీఎస్టీ ఆదాయం.. అక్టోబర్‌లో 8.77శాతం వృద్ధి

మొదటి పేజి తరువాయి

ఔషధాలు, సిమెంట్ వంటి పలు కీలక వస్తువులపై పన్ను రేట్లు తగ్గించినప్పటికీ ఈ స్థాయిలో వృద్ధి సాధించడం గమనార్హం.రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ బాబు ఏ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. అక్టోబర్ నెలలో నికర జీఎస్టీ వసూళ్లు రూ.3,021 కోట్లుగా నమోదయ్యాయి. ఇది అక్టోబర్ నెల వసూళ్లలో ఇప్పటివరకు రెండో అత్యధికం. ఇక స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.3,490 కోట్లకు చేరాయి. రాష్ట్ర వస్తు సేవల పన్ను (ఎస్జీఎస్టీ) రూపంలో రూ.1,247 కోట్లు (6.2 శాతం వృద్ధి), ఐజీఎస్టీ సెటిల్‌మెంట్ ద్వారా రూ.1,773 కోట్లు (10.65 శాతం వృద్ధి) సమకూరాయి. వీటితో పాటు పెట్రోలియం వ్యాట్ ద్వారా రూ.1,282 కోట్లు, వృత్తిపన్ను ద్వారా 18.26 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలు, పటిష్టమైన పన్నుల అమలు విధానాల వల్లే ఈ వృద్ధి సాధ్యమైందని అధికారులు విశ్లేషిస్తున్నారు. పన్ను ఎగవేతలను గుర్తించేందుకు డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. తప్పుడు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) క్లెయిమ్‌లను అరికట్టడం, బకాయిదారులపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం, వారి ఆస్తులు, బ్యాంకు ఖాతాల నుంచి పన్నులు వసూలు చేయడం వంటి చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. ఈ క్రమంలోనే రూ.279 కోట్ల తప్పుడు ఐజీఎస్టీ క్రెడిట్లను రద్దు చేసినట్లు వెల్లడించారు. అక్టోబర్ నెలలో అన్ని పన్నుల రూపంలో ప్రభుత్వానికి మొత్తం రూ.4,458 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.4,126 కోట్లతో పోలిస్తే ఇది 8.03 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు ప్రతినెలా వసూళ్లు గతేడాది కంటే మెరుగ్గా ఉన్నాయని కమిషనర్ తెలిపారు. సమర్థవంతమైన పన్నుల పరిపాలన, డేటా ఆధారిత పర్యవేక్షణ, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్లే ఈ సానుకూల ఫలితాలు వస్తున్నాయని ఆయన వివరించారు.

## లండన్ చేరుకున్న సీఎం చంద్రబాబు దంపతులు

మొదటి పేజి తరువాయి

విమానాశ్రయంలో తెలుగు కుటుంబాలు ఆత్మీయ స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా చంద్రబాబు అక్కడి తెలుగువారితో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి రెండు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలను అందుకోనున్నారు. లండన్‌కు చెందిన ప్రఖ్యాత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) సంస్థ ఈ అవార్డులను ప్రకటించింది. సామాజిక సేవా రంగంలో నారా భువనేశ్వరి అందిస్తున్న విశేష కృషికి గుర్తింపుగా 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్' అవార్డును ఆమెకు ప్రదానం చేయనున్నారు. అదేవిధంగా, కార్పొరేట్ పాలనలో అత్యుత్తమ ప్రమాణాలను పాటించినందుకు గాను హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు 'గోల్డెన్ పీకాక్' అవార్డు లభించింది. హెరిటేజ్ ఫుడ్స్ అధినేతగా ఈ పురస్కారాన్ని కూడా నారా భువనేశ్వరి అందుకోనున్నారు. ఎల్లుండి జరగనున్న కార్యక్రమంలో ఆమె ఈ రెండు అవార్డులను స్వీకరిస్తారు.

## హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



హైడ్రా విధ్వంసం సృష్టిస్తోందని మండిపడ్డారు. హైడ్రా చర్యలపై ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయి.. కానీ కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలే కనిపిస్తున్నాయని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించామని ఆయన గుర్తుచేశారు. హైదరాబాద్ నగరంలో 42 ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించామని మాజీ మంత్రి చెప్పారు.

పేదల పైనే హైడ్రా ప్రతాపం..

ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో హైడ్రా పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిన వారికి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములను, చెరువులను ఆక్రమించిన పెద్దోళ్ల విషయంలో హైడ్రా చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మంత్రి పొంగులేటి చెరువును పూడ్చి ఇల్లు కడితే ఆ ఇంటిని ఎందుకు కూల్చలేదని కేటీఆర్ హైడ్రా చీఫ్ ను నిలదీశారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన మంత్రి వివేక్ ఇల్లు కూల్చే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చకుండా, ఆయన కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే సమయం ఇచ్చిందని విమర్శించారు. గాజులరామారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్థలం జోలికి వెళ్లలేదు కానీ అదే గాజులరామారంలో పేదల ఇళ్లపైకి హైడ్రా బుల్డోజర్లను పంపిందని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రతిష్ఠాత్మక పోరు: జూబ్లీహిల్స్‌లో విజయం కోసం సీఎం రేవంత్ రెడ్డి యుద్ధ వ్యూహం

మొదటి పేజి తరువాయి



నువ్వా-నేనా అన్నట్లుగా సాగుతున్న ఈ పొలిటికల్ వార్‌లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, ఈ సెగ్మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించడం ఈ ఎన్నిక ప్రాధాన్యతను మరింత పెంచింది. జూబ్లీహిల్స్ విజయం తన ప్రభుత్వానికి, పార్టీకి కీలకమైన మైలురాయిగా భావిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఈ రోజు ఒక ముఖ్యమైన వ్యూహాత్మక సమీక్షను నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన క్యాంపు కార్యాలయం ఈ కీలక మంతనానికి వేదికైంది. ఈ సమావేశానికి మంత్రులు సహా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార బాధ్యతలు చూస్తున్న ముఖ్య ఇన్‌చార్జిలందరూ హాజరయ్యారు. ఈ సమీక్షా సమావేశానికి ముందు నాయకులకు ఆతిథ్యమిస్తూ ఒక లంచ్ మీట్ను ఏర్పాటు చేశారు. తద్వారా, అనధికారిక వాతావరణంలో, పూర్తి స్వేచ్ఛాయుతమైన చర్చల ద్వారా లోతైన రాజకీయ అంశాలను చర్చించడానికి మార్గం సుగమమైంది. భోజనం అనంతరం ప్రారంభమైన సమీక్ష సుదీర్ఘంగా కొనసాగింది. ఈ చర్చలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనుసరించాల్సిన ప్రచార వ్యూహాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను ఇన్‌చార్జిలు సీఎంకు అందించారు.

ఏయే ప్రాంతాల్లో పార్టీ బలంగా ఉంది, ఎక్కడ బలహీనతలను అధిగమించాలి, ఓటర్లను ఎలా కలుసుకోవాలి, ప్రధానంగా ఏయే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి వంటి విషయాలపై విస్తృతమైన ప్రణాళికను సిద్ధం చేశారు. ముఖ్యంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, హామీలు మరియు నియోజకవర్గానికి చేయబోయే అభివృద్ధి పనులు గురించి ప్రజలకు స్పష్టంగా వివరించడానికి అవసరమైన కార్యాచరణను ఖరారు చేశారు. ?సమావేశం చివర్లో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అంతిమ సందేశాన్ని స్పష్టం చేశారు. ఈ ఎన్నికను పార్టీకి జీవన్మరణ సమస్యగా తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ స్థానాన్ని గెలిచి తీరాల్సిందేనని ఆయన నేతలకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. నాయకులు అందరూ తమ వ్యక్తిగత విభేదాలు పక్కన పెట్టి, సమన్వయంతో, అంకితభావంతో పని చేయాలని, ప్రతి ఒక్కరూ ఈ విజయ లక్ష్యం కోసం తమ వంతు పాత్ర సమర్థవంతంగా పోషించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఈ ప్రేరణాత్మక సందేశం, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపి, రాబోయే ఉప ఎన్నిక ప్రచారానికి పూర్తి స్థాయిలో సన్నద్ధం కావడానికి సంకేతంగా నిలిచింది.

## ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాక్, కాంగ్రెస్ కోలుకోలేకపోయాయి

మొదటి పేజి తరువాయి



పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అంతం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించామని ప్రధాని తెలిపారు. ఆ సైనిక చర్యను చూసి యావత్ భారతావని గర్వించిందని చెప్పారు. జమ్మూకశ్మీరుకు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేసే ధైర్యాన్ని గత ప్రభుత్వాలు చేయలేకపోయాయని, తాను ఇచ్చిన మాట ప్రకారం అది చేసి చూపించానని మోదీ తెలిపారు. ఆదివారం బిహార్‌లోని అర్రా అసెంబ్లీ స్థానంలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకుల కంటే ఎక్కువ జనాదరణ పొందుతున్నారనే అక్కసుతో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌నూ కాంగ్రెస్ పార్టీ అవమానించిందని మోదీ ధ్వజమెత్తారు.

ఆర్‌జేడీ– జంగిల్ రాజ్, కాంగ్రెస్ – సిక్కుల ఊచకోత

'జంగిల్ రాజ్ అనగానే బిహార్‌లో సాగిన ఆర్‌జేడీ పాలన గుర్తుకొస్తుంది. అప్పట్లో 37వేల మంది కిడ్నాప్‌కు గురయ్యారు. ప్రజల ప్రాణాలు కాపాడే డాక్టర్లు కూడా ఆనాడు బిక్కుబిక్కుమంటూ బతకాల్సి వచ్చింది. బుజ్జగింపు రాజకీయాలకు ఆర్‌జేడీ పెద్దపీట వేసింది. సిక్కుల నరమేధం అనగానే కాంగ్రెస్ పార్టీ గుర్తుకొస్తుంది. 1984 సంవత్సరంలో నవంబరు 1, 2 తేదీల్లోనే ఆ నరమేధం జరిగింది. ఈరోజు నవంబరు 2వ తేదీనే. కొందరు కాంగ్రెస్ పార్టీ నేతలే దిల్లీ సహా పలు ప్రాంతాల్లో 1984లో సిక్కుల ఊచకోతకు పాల్పడ్డారు. ఆ నరమేధంలో భాగమైన వాళ్లకు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ కొత్తకొత్త పదవులు ఇస్తోంది, పూర్తిస్థాయిలో గౌరవిస్తోంది. అలాంటి వాళ్లను ప్రోత్సహిస్తోంది. ఈ పాపాలకు పాల్పడినందుకు కాంగ్రెస్, ఆర్‌జేడీలకు అస్సలు పశ్చాత్తాపం లేదు' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

'తుపాకీని గురిపెట్టి సీఎం అభ్యర్థిత్వాన్ని ఆర్‌జేడీ పొందింది'

'ఆర్‌జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ప్రతిపక్ష కూటమి సీఎం అభ్యర్థిగా గుర్తించేందుకు కాంగ్రెస్ అస్సలు అంగీకరించలేదు. చివరకు కాంగ్రెస్ తలకు నాటు తుపాకీని గురిపెట్టి మరీ బిహార్ సీఎం అభ్యర్థిత్వాన్ని ఆర్‌జేడీ దక్కించుకుంది. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, ఆర్‌జేడీ పార్టీలు పరస్పరం తలలను పగలగొట్టుకుంటాయి. ఇలాంటి పార్టీలు బిహార్‌కు మేలును చేయలేవు. ఎన్‌డీఏ కూటమి రికార్డు స్థాయి విజయాన్ని అందుకోబోతోంది. వికసిత బిహార్ సాకారం దిశగా అడుగులు పడతాయనే నమ్మకం నాకుంది. ఈ ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయనే దానిపై దిల్లీలో ఉన్న రాజకీయ విశ్లేషకులు ఎంతో మేధోమధనం చేస్తున్నారు. వారంతా బిహార్‌కు వస్తే నిజం తెలుస్తుంది. ఇక్కడ గాలి ఎటువైపు వీస్తోందో అర్థమవుతుంది. జంగిల్ రాజ్ వాళ్లకు దారుణమైన ఫలితం రాబోతోంది' అని ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.

చొరబాటుదారులను బిహార్ నుంచి తరిమికొట్టాల్సిందే

'బిహార్‌లోని భోజ్‌పూర్, దాని పరిసర జిల్లాల నుంచి భారీసంఖ్యలో యువత భారత సైన్యంలో చేరుతుంటారు. దేశ భద్రతకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' స్కీం ద్వారా ఇప్పటిదాకా రూ.1 లక్ష కోట్లను మాజీ సైనికుల కుటుంబాలకు పంపిణీ చేశాం. బిహార్‌లో దాక్కున్న చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ రాష్ట్రంలో యాత్రను నిర్వహించారు. చొరబాటుదారులను బిహార్ నుంచి తరిమికొట్టాల్సిందే. లేదంటే బిహారీల వనరులను వాళ్లు కబళిస్తారు. బిహార్‌లోని వీర్ కున్వర్ సింగ్ జన్మస్థలం జగదీశ్‌పూర్‌ను డెవలప్ చేయాలని మా కూటమి భావిస్తోంది. 1857 సిపాయిల తిరుగుబాటులో పాల్గొన్న భారత విప్లవ యోధుల్లో వీర్ కున్వర్ సింగ్ ముఖ్యులు. భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని నిలపాలనే ధ్యాస కానీ, ఆసక్తి కానీ ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లకు ఉండదు. మేం ప్రయాగ్ రాజ్‌లో అట్టహాసంగా మహాకుంభ మేళా నిర్వహించాం. ఇటీవలే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఛట్ పూజను అపహాస్యం చేసేలా తప్పుడు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాళ్లకు బిహార్ ప్రజలు గుణపాఠం చెప్పాలి. ఛట్ పూజ కోసం బిహార్‌కు వచ్చిన వాళ్లంతా ఓటింగ్ ప్రక్రియ పూర్తయ్యే దాకా రాష్ట్రంలోనే ఉండండి" అని ప్రధాని మోదీ తెలిపారు.

## భారత్ 'త్రిశూల్' విన్యాసాలకు పోటీగా పాక్ ఫైరింగ్ డ్రిల్!

మొదటి పేజి తరువాయి

జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామాలను ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ విశ్లేషకుడు డామియన్ సైమన్ మొదట వెలుగులోకి తెచ్చారు.భారత్ అక్టోబర్ 30 నుంచి నవంబర్ 10 వరకు పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని సర్ క్రీక్ ప్రాంతంలో 'త్రిశూల్' పేరుతో భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది. ఇటీవలి కాలంలో దేశంలో జరిగిన అతిపెద్ద సైనిక ఆపరేషన్లలో ఇది ఒకటని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. త్రివిధ దళాల సమష్టి సామర్థ్యాలు, ఆత్మనిర్భరత, సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించడమే ఈ విన్యాసాల లక్ష్యమని తెలిపింది. ఇందుకోసం 28,000 అడుగుల ఎత్తు వరకు గగనతలాన్ని రిజర్వ్ చేసినట్లు ఉపగ్రహ చిత్రాలు సూచిస్తున్నాయి. సౌరాష్ట్ర తీరంలో ఉభయచర ఆపరేషన్లు, క్రీక్, ఎడారి ప్రాంతాల్లో సైనిక విన్యాసాలు దీనిలో భాగంగా ఉన్నాయి. దీనికి కౌంటర్‌గా పాకిస్థాన్ వ్యూహాత్మక చర్యలు చేపట్టింది. అక్టోబర్ 28-29 తేదీల్లో తన గగనతలంలో కొన్ని మార్గాలను మూసివేస్తూ పాకిస్థాన్ 'నోటీస్ టు ఎయిర్‌మెన్' (నోటమ్) జారీ చేసింది. తాజాగా భారత విన్యాసాలు జరుగుతున్న ప్రాంతంలోనే ఫైరింగ్ కోసం నావికాదళ హెచ్చరికలు జారీ చేసింది. భారత్ సరిహద్దు విన్యాసాలను తాము నిశితంగా గమనిస్తున్నామనే సంకేతాలను పాక్ పంపుతున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఇలాంటి పోటీ విన్యాసాలు, హెచ్చరికలు సాధారణమైపోయాయి. ఇవి ప్రత్యక్ష ఘర్షణకు దారితీయకపోయినా, పరస్పరం తమ సన్నద్ధతను ప్రదర్శించుకునే వ్యూహాత్మక సంకేతాలని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, ఒకే ప్రాంతంలో ఇరు దేశాల సైనిక కార్యకలాపాలు జరగడం వల్ల అపార్థాలకు, ప్రమాదాలకు ఆస్కారం పెరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కరూర్ ఘటనకు విజయే బాధ్యుడు.. ఉదయనిధి స్టాలిన్ సంచలన ఆరోపణలు!

తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. కరూర్‌లో 41 మంది మరణానికి కారణమైన తొక్కిసలాట ఘటనపై ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దుర్ఘటనకు విజయే ప్రధాన బాధ్యుడని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు.ఈ ఘటనపై ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ "కరూర్‌లో జరిగిన దానికి అందరూ బాధ్యులే, కానీ ఒకరు మాత్రం అత్యంత ప్రధాన బాధ్యులుగా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో ఆయన నేరుగా విజయ్‌ను ఉద్దేశించారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. విజయ్ ఏర్పాటు చేసిన రాజకీయ ర్యాలీలోనే ఈ విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే.ప్రస్తుతం ఈ కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) విచారిస్తోంది. అయితే, విజయ్‌ను రాజకీయంగా నియంత్రించేందుకే బీజేపీ ప్రభుత్వం సీబీఐని రంగంలోకి దించిందని డీఎంకే ఆరోపిస్తోంది. ఈ దుర్ఘటన జరిగినప్పటి నుంచి డీఎంకే నేతలు విజయ్, ఆయన పార్టీ టీవీకేను బాధ్యులను చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ఉదయనిధి చేసిన వ్యాఖ్యలతో అధికార డీఎంకే, కొత్తగా ఏర్పాటైన టీవీకే మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ ఆరోపణలు తమిళనాడు రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి.

## ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు: జోగి రమేశ్ అరెస్టుపై జగన్ స్పందన

నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ ను అరెస్టు చేయడంపై ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ అక్రమ అరెస్టు అని పేర్కొంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నకిలీ మద్యం కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయి, దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే నిస్సిగ్గుగా ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. "చంద్రబాబు గారూ... మీ నకిలీ మద్యం ఫ్యాక్టరీలు బయటపడ్డ వ్యవహారంలో అడ్డంగా మీరు దొరికిపోయి, దీని నుంచి తప్పించుకోవడానికి నిస్సిగ్గుగా కుట్రలకు పాల్పడుతూ మా పార్టీకి చెందిన బీసీ నాయకుడు, మాజీ మంత్రి జోగిరమేశ్ ను అన్యాయంగా అరెస్టు చేశారు. ముమ్మాటికీ ఇది అక్రమ అరెస్టు. జోగి రమేశ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. గత 18 నెలలుగా ప్రభుత్వం మీది, పాలన మీది. పట్టుబడ్డ నకిలీ మద్యం మీ హయాంలోనిది. పట్టుబడ్డవారిలో మీ పార్టీనుంచి ఎన్నికల్లో పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి మొదలు, మీతోనూ, మీ కొడుకుతోనూ, మీ మంత్రులతోనూ, మీ ఎమ్మెల్యేలతోనూ, అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగినవారే ఉన్నారు. మీరు తయారు చేసిన మీ నకిలీ మద్యాన్ని అంతా అమ్మేది, మీరు తీసుకు వచ్చిన మీ ప్రైవేటు లిక్కర్ షాపుల్లోనే, మీ కార్యకర్తలు, నాయకులు నడిపే బెల్టుషాపుల్లోనే, పర్మిట్ రూముల్లోనే. మరి తయారీ మీది, చేసిన వారు మీవారు, అమ్మేదీ మీరే, కాని బురదజల్లేది, అక్రమ అరెస్టులు చేసేది మాత్రం మావాళ్లని. నిన్న కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటకు కారణమైన ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టిమళ్లించడానికి, మొంథా తుపాను కారణంగా కుదేలైన రైతు గోడును పక్కదోవపట్టించడానికి ఈ అక్రమ అరెస్టుకు పాల్పడి, దుర్మార్గానికి ఒడిగట్టారు. నకిలీ మద్యం వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలంటూ జోగి రమేశ్ హైకోర్టులో పిటిషన్ వేసిన మరుసటిరోజే అరెస్టుకు దిగారంటే చంద్రబాబుగారూ.. మీరు ఎంతగా భయపడుతున్నారో అర్థం అవుతోంది. నకిలీ మద్యం వ్యవహారంలో మీ ప్రమేయం, మీ మనుషుల ప్రమేయం లేకపోతే సీబీఐ చేత విచారణకు భయమెందుకు చంద్రబాబు గారూ? ఎందుకు వెనకడుగు వేస్తున్నారు? మీ జేబులో ఉన్న సిట్ మీరు ఏం చెబితే అది చేస్తుంది. మీరు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్. మీ మాఫియా వ్యవహారాల మీద మీరే విచారణ చేయించడం హాస్యాస్పదం కాదా? ఇలాంటి రాక్షస పాలనలో మీ నుంచి ఏమి ఆశించగలం?" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## మంత్రివర్గంలో మన వాటా మనకు దక్కాల్సిందే

మొదటి పేజి తరువాయి

ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో రాజకీయ పార్టీలు ఇన్వాల్వ్ కాకపోతే ఉద్యమం సక్సెస్ కాదనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. అందుకే అన్ని పార్టీలను భాగస్వాములను చేసి జేఏసీ అందరిదిగా ఉండాలని సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక కోసం ఇవాళ బంజారాహిల్స్ లోని కళింగ భవన్?లో జరిగిన బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీసీలకు కేవలం స్థానిక సంస్థల్లో మాత్రమే కాదు చట్టసభల్లో రిజర్వేషన్లు కావాలన్నారు. మంత్రివర్గంలో మన వాటా మనకు దక్కాల్సిందేనన్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణ జేఏసీ కూడా వందల సార్లు ఇచ్చుక పోయేదని కానీ ఓపిక పట్టి కలిపి ఉంచామని ఈటల చెప్పారు. బీసీ జేఏసీ వేదిక ఎవరికి వారు పార్టీ ఉపన్యాసాలు ఇచ్చుకునేందుకు, ఎవరి సిద్ధాంతం వారు చెప్పడానికి కాదన్నారు. మనదంతా రాజ్యాధికారం అనే ఒకటే సిద్ధాంతం ఉండాలన్నారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు అయినా తెలంగాణలో బీసీ సీఎం ఎందుకు కాలేదని ప్రశ్నించారు. బీసీ జనాభా ఎక్కువ ఉన్నా బీసీ సీఎం ఎందుకు కాలేదో మనల్ని మనం ప్రశ్నించుకోవాలి తప్ప వేరే వారిని దూషణలు అవసరం లేదన్నారు. రిజర్వేషన్ల సాధనతో పాటు బీసీ జేఏసీ మరో పని చేయాలని ఈటల సూచించారు. డబ్బులతో ఓట్లు కొనుక్కొనే వ్యవస్థను ధ్వంసం చేయాలని పెట్టుబడి దారులు, డబ్బులు ఎరవేసి వారు ఉన్నంత కాలం మనం గెలవలేమన్నారు. ఈ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు. ఉద్యమాలకు పుట్టినిల్లు తెలంగాణ అని మన సమాజం ఎప్పుడు యాక్టివ్ గా ఉంటుందన్నారు. చైతన్యం మన లక్షణం. తెలంగాణ మట్టి ప్రజలు అన్యాయంను సహించరని చెప్పారు. మనది గొంతెమ్మ కోరిక కాదని న్యాయమైన కోరిక అన్నారు.ఈ దేశంలో బ్రాహ్మణ, వైశ్యులతో సహా అన్ని కులాలకు రిజర్వేషన్లు అందుతున్నాయని మనం న్యూనత భావనతో ఉండాల్సిన అవసరం లేదన్నారు. అంబేద్కర్ ప్రపంచ మేధావిగా గుర్తు పొందారని కులం మతం పేదరికం విజ్ఞానికి అడ్డం కాదని గుర్తు చేశారు. డబ్బులతో సీట్లు కొనుక్కున్న వారి వల్ల నాణ్యత కోల్పోతున్నాం తప్ప రిజర్వేషన్ల వల్ల కాదని ఈటల అన్నారు. బీసీ రిజర్వేషన్లు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ రాదు అనే ఆలోచన తెలంగాణ సమాజం, బీసీ జాతుల్లో వచ్చింది. తొందర పడకండి ఈ రిజర్వేషన్లు ఎక్కడికి పోవని అందుకే మొన్న బంద్ విజయవంతం అయ్యిందని చెప్పారు. మీలాంటి సంఘాల పుణ్యమే బీసీ లీడర్ల గెలుపు అన్నారు. జేఏసీ అంటేనే ఒక్కటే జెండా ఒక్కటే ఎజెండా అని చ్నెప్పారు. రిజర్వేషన్ల అంశం కోట్ల మంది భవిష్యత్తుకు సంబంధించినదని మనం ఇక్కడ పిడికెడు మందిమే ఉన్నాము. ప్రజల ఆశయాలకి అనుగుణంగా మనం పని చెయ్యాలన్నారు. మంద కృష్ణ ఉద్యమం చూసి మోడీ ఒక మాట అన్నారు. 30 ఏళ్లుగా జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమం అణిచి వేసే అధికారం ఎవరికీ లేదు అని చెప్పారని గుర్తు చేశారు. మనకు అసాధ్యమైంది ఏమీ లేదాని కావాల్సింది కమిట్మెంట్ మాత్రమేనన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఆగవద్దని చెప్పారు.

## దమ్ముంటే ఆ పథకం ఆపండి... సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిం చడంపై ఇప్పటికే బీజేపీ తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మజ్లిస్ ఓట్లను దక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేస్తున్న ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను బెదిరించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

# సంపాదకీయం

## భయం చచ్చిపోతే అవినీతి బరితెగిస్తుంది

ఒక సీనియర్ పోలీసు అధికారి ఎప్పుడు అవినీతి పరుడవుతాడు? సమాధానం%-% 'అతనికి భయం లేకపోతే.' అవినీతి లాభదాయకమని తెలిసినప్పుడు. తనను ఎవరూ పట్టుకోలేరని నమ్మినప్పుడు. తనను రక్షించేవారు ఉన్నారని తెలిసినప్పుడు. తన భాగస్వాములు తనకు భయపడతారని, చట్టానికి కాదు అని తెలిసినప్పుడు. తనను ఎవరూ బహిర్గతం చేయలేరని, ఎందుకంటే తాను వారి రహస్యాలను కూడా బయటపెట్టగలడని తెలిసినప్పుడు%-% అప్పుడు తెగులు ప్రారంభం అవుతుంది. ఒకసారి అవినీతి మొదలైతే, అది మౌనంగా వ్యాపిస్తుంది. ఇటీవల ఒక డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డీఐజీ) అవినీతిలో పట్టుబడి జైలులో ఉండటం ప్రజల నమ్మకాన్ని మరోసారి కుదిపేసింది. ఇతను ఇంతకాలం, అంత ఎలా దాచుకున్నాడు కాదు. అసలైన ప్రశ్న%-% ఇతని గురించి ఎంతమందికి మందికి తెలుసు? ఎవరెవరు లాభపడ్డారు? పోలీసు వ్యవస్థలో ఇంటెలిజెన్స్, విజిలెన్స్ విభాగాలు ఉన్నా, ఇంత పెద్ద అవినీతి ఎవరికీ తెలియకపోవడం నమ్మశక్యం కాదు. కానీ హెూదాలు శాసించే వ్యవస్థలో, మౌనం ఆధారంగా నడిచే వ్యవస్థలో అవినీతి గురించి తెలియడం, దానికి వ్యతిరేకంగా చర్య తీసుకోవడం చాలా భిన్నమైన విషయాలు. అవినీతిపరుడు ఒంటరిగా కాదు, మౌనంగా సహకరించే వారి మధ్యలో జీవిస్తాడు. అతని సహచరులు లంచాలు పంచుకోకపోయినా, మౌనం పంచుకుంటారు. అతని సీనియర్లు అతని లోభాన్ని నమ్మకపోయినా, ప్రశ్నించకుండా ఉండటానికి ఇష్టపడతారు. జూనియర్‌లు చూస్తారు, నేర్చుకుంటారు%-% నిజాయితీ అనేది లాభదాయకమైంది కాదని భావిస్తారు. క్రమంగా ఒక ప్రమాదకరమైన అంచనాకు వస్తారు%-% వ్యవస్థలో అవినీతి మినహాయింపు కాదు, వ్యవస్థాగత యంత్రం నడవడానికి కందెన అనే నమ్మకం ఏర్పడుతుంది. అందుకే ఒక సీనియర్ అధికారి అవినీతి సొమ్ముతో దొరికిపోయినప్పుడు కలిగే విభ్రాంతి చాలా కృత్రిమంగా ఉంటుంది. పోలీస్ వ్యవస్థలో పనిచేసే వారందరికీ తెలుసు, అవినీతి దారితప్పిన వ్యక్తిది కాదు, అది లోతుగా వ్యాపించిన వ్యాధి అని. ఐపీఎస్‌ను 'ఎలైట్' సర్వీస్‌గా పిలుస్తారు. నిజంగా చాలా మంది అధికారులు ధైర్యంగా, నిజాయితీగా పని చేస్తారు. అందుకు చాలా మూల్యం కూడా చెల్లిస్తారు. కానీ ఈ 'ఎలైట్' అనే పదం కొందరికి రక్షణ కవచంగా మారింది. చట్టానికి అందనంత దూరంలో ఉన్నట్లు భావిస్తారు. రాజకీయ సంబంధాలు, బ్యూరోక్రటిక్ శక్తి, అనుచరుల విశ్వాసం కలగలిపి వారికి రక్షణ కవచం ఉన్నట్లు భావన కలిగిస్తుంది. బదిలీలు మేనేజ్ చేయవచ్చు, విచారణలు ఆలస్యం చేయవచ్చు, ఫైళ్లు మాయమవుతాయి. పర్యవేక్షణ వ్యవస్థలు తప్పు చేసిన వారిని జవాబుదారీ చేయడం కంటే కాపాడడానికే ఉపయోగపడతాయి. ఈ విధంగా శిక్షల నుంచి రక్షించే వలయం ఏర్పడుతుంది. ఒక ఆరోగ్యకరమైన వ్యవస్థలో రెండు రకాల భయాలు ఉంటాయి%-% తప్పు చేయడం అంటే భయం... పట్టుబడడం అంటే భయం. ఇవి రెండూ లేకపోతే, అవినీతి తప్పనిసరిగా విజృంభిస్తుంది. నాయకత్వ స్థాయిలో ఉన్న చాలామందికి ఈ భయాలు పోయి చాలా కాలమైంది. రాజకీయ ప్రాబల్యం ఒక రక్షణ వలయం వారికి. వ్యవస్థీకృత జడత్వం ఇంకొక రక్షణ వలయం. నిశ్శబ్దంగా లేక పంచుకున్న అవినీతి వల్ల సహకరించేవారు ఈ రక్షణ వలయాన్ని పూర్తి చేస్తారు. వ్యవస్థను తప్పుదారి పట్టించగలను, దర్యాప్తును ప్రభావితం చేయగలను, విచారణను తొక్కిపెట్టగలను అని అధికారి భావించినంత కాలం, నీతిగా ఉండడం అనేది వీలైతే పాటించే ఒక సుగుణం. ఒక సీనియర్ అధికారి పట్టుబడితే, అది కేవలం అతని పరాభవమే కాదు%-% మొత్తం పోలీసు వ్యవస్థపై మచ్చ. నిజాయితీపరులైన వందలాది అధికారుల విశ్వసనీయతను అది బలహీనపరుస్తుంది. ప్రజలు పోలీసులను రక్షకులుగా కాకుండా, యూనిఫామ్‌లో ఉన్న వేటగాళ్లుగా చూస్తారు. నిజాయితీ గల ఒక కానిస్టేబుల్ లేదా ఎస్పీ తాము ఒంటరివాళ్లమై పోయామని భావిస్తారు. అవినీతి పై నుంచి కిందికి పాకుతుంది%-% హెడ్‌క్వార్టర్స్ నుంచి వీధిలోని రోజువారీ మామూళ్లు వసూలు చేసే బీట్ కానిస్టేబుల్ వరకు. అవినీతిని మౌనంగా భరిస్తే చెల్లించే మూల్యం కేవలం డబ్బులో కాదు%-% దిగజారే మనోబలంలో ఉంటుంది. ఒకరిని సస్పెండ్ చేయడం లేదా అరెస్ట్ చేయడం సరిపోదు. వ్యవస్థను శుద్ధి చేయాలంటే లోతుగా చూడాలి%-% అవినీతికి సహకరించిన నెట్‌వర్క్‌లు, మౌనంగా ఉన్న అధికారులు, లాభపడిన రాజకీయ నాయకుల వైపు చూడాలి. స్వతంత్ర విజిలెన్స్, స్వేచ్ఛతో కూడిన విచారణలు అవసరం. పోలీస్ విభాగంలో ఉన్న విజిల్ బ్లోయర్లకు రక్షణ అవసరం. బదిలీలను రాజకీయ ప్రభావం నుంచి రక్షించాలి. అత్యంత ముఖ్యంగా%-% పోలీస్ వ్యవస్థలో చట్టం పట్ల భయాన్ని పునరుద్ధరించాలి, రాజకీయ నాయకులు అంటే కాదు. పదవులు, హెూదాలు అవినీతిపరులను రక్షించలేవనే విశ్వాసాన్ని కలిగించాలి. పట్టుబడడం అంటే పరువు పోవడమని, బేరసారాలకు తలుపులు తెరవడం కాదని తెలియజెప్పాలి. అప్పుడు మాత్రమే అతను తీసుకునే ప్రమాణం%-% "భయమూ, పక్షపాతం లేకుండా సేవ చేయడం"%-% అర్థవంతమవుతుంది. భయపడడానికేమి లేదని ఒక సీనియర్ అధికారి భావిస్తే, అవినీతి అనివార్యం అవుతుంది. వ్యవస్థ తనను జవాబుదారీ చేస్తుందని నమ్మితే, నిజాయితీ తిరిగి వస్తుంది. ఏది ఎంచుకుంటామనేది మన చేతుల్లోనే ఉంది%-% మౌనంగా ఉండడమా లేక ధైర్యంతో ఎదుర్కోవడమా? మౌన అంగీకారమా లేక మనస్సాక్షితో ప్రశ్నించడమా. ఎందుకంటే చట్టాన్ని అమలు చేసేవారు దానికి భయపడకపోతే, ఆ చట్టానికి అర్థమే ఉండదు.

# తాత్కాలిక సంధి' కాలం!



ఎట్టకేలకు అమెరికా%-%చైనాల మధ్య తాత్కాలిక సంధి కుదిరింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు దక్షిణ కొరియాలోని బూసాన్‌లో గురు వారం చర్చించాక ఇరు దేశాల మధ్యా తాత్కాలిక సంధి కుదిరింది. వాణిజ్య కీచులాట లకు రెండు దేశాలూ ఏడాది పాటు విరామం ప్రకటించాయి. చైనా దిగుమతులపై విధించిన సుంకాల్లో 10 శాతం తగ్గించాలని అమెరికా నిర్ణయించింది. అలాగే అపురూప ఖనిజాల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలని చైనా నిర్ణయం తీసుకుంది. దాంతోపాటు అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను పునరుద్ధరించటానికి అంగీకరించింది. రెండు దేశాల దోబూచులాట ట్రంప్ ఆగమనంతో మాత్రమే మొదలుకాలేదు. ఆ రెండింటి మధ్యా అంతకుముందే ఉన్న వాణిజ్య ఆధిపత్య పోటీ జో బైడెన్ హయాంలో తీవ్రతరమైంది. దాన్ని ట్రంప్ మరింత ఎగదోశారు. మొన్న ఏప్రిల్‌లో చైనాపై 145 శాతం సుంకాలు విధించారు. ఈ బ్లాక్‌మెయిల్‌కు తలొగ్గబోమనీ, తుదివరకూ పోరాడతామనీ చైనా జవాబిచ్చింది. ఈ పోటీ ఎలాంటి మలుపులు తిరుగుతుందో తెలియక ప్రపంచ దేశాలన్నీ సతమతమయ్యాయి. కానీ తాజా చర్చల వల్ల తాత్కాలికంగానైనా అవి సద్దు మణగటం మంచి పరిణామం. ఈ చర్చలు మరిన్ని చర్చలకు దారితీసి వాణిజ్య సంధికి దారితీయొచ్చన్న ఆశాభావం కూడా అందరిలో వ్యక్తమవుతోంది. ఇద్దరు దేశాధినేతలు కలుసుకున్నప్పుడు చిరునవ్వులు రువ్వుకోవడం, ఎక్కువసేపు కరచాలనాలతో ఫొటోలకు పోజులివ్వటం రివాజే. ట్రంప్, జిన్‌పింగ్‌లిద్దర్నీ అంచనా వేయటం అంత సులభం కూడా కాదు. అందులోనూ ట్రంప్ 24 గంటలు తిరగకుండా మాట మార్చటంలో సిద్ధహస్తుడు. అందువల్ల బూసాన్ సమావేశంపై పెద్దగా ఆశలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. పైగా చర్చల అనంతరం ట్రంప్ ప్రకటించినంతస్పష్టంగా చైనా వైపు నుంచి వివరణ లేదు. 'కీలక ఆర్థిక, వాణిజ్య అంశాలపై అధినేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఇరు దేశాల మధ్య దృఢమైన పునాది కోసం ట్రంప్‌తో కలిసి పనిచేయటానికి షి సంసిద్ధత చూపారు' అని చైనా ప్రకటన చెబుతోంది. అపురూప ఖనిజాల సంగతేమీ అందులో లేదు. కాకపోతే చైనా వాణిజ్య శాఖ ప్రకటన 'అక్టోబర్ 9 నాటి ఎగుమతుల నియంత్రణలను' తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తెలి పింది. అందులో అపురూప ఖనిజాలు కూడా ఉన్నాయి. కార్లు, సెమీ కండక్టర్లే కాక సైనిక ప్రయోజనాలకు వినియోగిస్తున్నట్టు తేలినందువల్లే నియంత్రణ విధించామని చైనా లోగడ తెలిపింది. ట్రంప్ తగ్గించామంటున్న సుంకాల విషయంలోనూ తకరారు ఉంది. మాదక ద్రవ్యాల తయారీకి తోడ్పడే ఫెంటానిల్ రసాయనాన్ని చైనా ఎగుమతి చేస్తోందని ఆరో పిస్తూ చైనా సరుకులపై ట్రంప్ 20 శాతం సుంకాలు విధించారు. ఇప్పుడు 10 శాతం తగ్గించటమంటే దాన్ని పూర్తిగా ఉపసంహరించుకోలేదని అర్థం. తాము కూడా సుంకాలు సవరిస్తామని చైనా అంటున్నది. తమ ఎన్‌విడియా కంపెనీ చిప్‌లను చైనా కొనుగోలు చేయొచ్చని ట్రంప్ అన్నప్పటికీ బ్లాక్‌వెల్ చిప్‌ల విషయం చర్చకు రాలేదంటున్నారు. అంటే ఈ సంధిలోనూ అపరిష్కృత సమస్యలు దాగున్నాయి.రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలూ అగ్రభాగాన ఉన్నాయన్న మాటేగానీ మాంద్యంతో యాతన పడుతున్నాయి. ట్రంప్ సుంకాల యుద్ధంతో సోయాబీన్స్‌ను బ్రెజిల్ నుంచి చైనా కొనుగోలు చేయటం మొదలెట్టింది. దాంతో అమెరికా రైతులు దివాలా స్థితికి చేరారు. అది ట్రంప్‌ను ఊపిరాడకుండా చేస్తోంది. అందుకే జిన్‌పింగ్‌తో చర్చల్లో తైవాన్ సమస్య జోలికి పోలేదు. అటు చైనా 2021 నాటి స్థిరాస్తి మార్కెట్ సంక్షోభం నుంచి బయటపడలేదు. దేశంలో కొనుగోలు శక్తి పడిపోవటంతో సరుకు అమ్ముడు కాక మార్కెట్లు నేలచూపు చూస్తున్నాయి. 2035 నాటికి ఏఐలో అగ్రగామిగా మారి తిరిగి పుంజుకోవాలనుకుంటున్నా అమెరికా నియంత్రణలు అడ్డంకిగా మారాయి. విద్య, నైపుణ్యాల్లో భారీగా వ్యయం చేయాలనుకుంటున్న చైనా అందుకవసరమైన పెట్టుబడుల కోసం చూస్తోంది. అపురూప ఖనిజాల నియంత్రణ ద్వారా ఇప్పటికైతే అమెరికాను దారికి తెచ్చుకుంది. వచ్చే ఏప్రిల్‌లో బీజింగ్ సందర్శిస్తానని ట్రంప్ అంటున్నారు గనుక ఆ లోగా ఈ 'తాత్కాలిక సంధి' సామరస్యానికి దారి తీస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

# ఆపత్కాలంలో ఆసరా ఏది?



తెలుగు రాష్ట్రాలను కంటి మీద కునుకు లేకుండా చేసిన మొంథా తుపాను చివరకు ప్రశాంతంగా ముగిసినా ఎడతెరిపి లేని వర్షాలతో లక్షలాది ఎకరాల పంటలకు తీవ్ర నష్టం కలిగించింది. రెండు చోట్లా నదులూ, వాగులూ, వంకలూ, గెడ్డలూ ఉద్ధృతంగా ప్రవహించి కట్టలు తెంచుకుని జనావాసాలను ముంచెత్తాయి. సముద్రంలో పెను తుపానుగా బలపడి ప్రళయ భీకర రూపంతో భయపెడుతూ వచ్చిన తుపాను, తీరానికి దాదాపు 100 కిలోమీటర్ల దూరంలో ఉండగా ఏర్పడిన 'విండ్ షీర్'(గాలికోత) ధాటికి విచ్ఛిన్నమై శాంతించిందని వాతావరణ నిపుణులంటున్న మాట. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంతాల్లో 15 లక్షల ఎకరాల్లోని వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో వరి విస్తీర్ణమే 11 లక్షలంటున్నారు. తెలంగాణలో దాదాపు 14 జిల్లాలు మొంథా ప్రభావంతో కుండపోత వర్షాలతో ఇక్కట్లపాలయ్యాయి. పలు జిల్లాల్లో పంటలు దెబ్బతినటంతో పాటు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం సైతం నీట మునిగింది. ప్రకృతి వైపరీత్యాల ఆనవాళ్లను ముందుగా గుర్తించే సాంకేతికత అందుబాటులో కొచ్చి తుపాను తాకిడి ప్రాంతాల్లోని ప్రజలను సహాయ శిబిరాలకు తరలించటం సులభ మవుతోంది. కానీ అది మాత్రమే సరిపోదు. విపత్తులొస్తే... పంట నష్టం ఏర్పడితే జరగ గల నష్టాన్ని అంచనా వేసుకుని పంటల బీమా పథకాలను అమలు చేయాలి. ఇన్‌పుట్ సబ్సిడీలివ్వాలి. రైతులకు ఆసరాగా నిలిచే 'రైతు భరోసా' వంటి పథకాలుండాలి. ఆర్బీకేలు అన్ని విధాలా సాయపడాలి. పంట దిగుబడులకు గిట్టుబాటు ధరలుండాలి. ఎన్నో తుపాన్లు చూశానని ఏపీ ముఖ్యమంత్రి స్వోత్కర్షకు పోతున్నారు. నిజమే... ఆయన వచ్చి నప్పుడల్లా అయితే తుపాన్లు లేదా కరువు కాటకాలు రివాజైన సంగతి తెలుసు. మరి ఎన్నో తుపాన్లు చూసిన నేతకు ఆపత్కాలంలో అక్కరకొచ్చే ముందస్తు చర్యలు తీసు కోవాలన్న స్పృహ ఎందుకు అడుగంటింది? అంతకుముందు జగన్ ప్రభుత్వ హయాంలో 85 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగేలా దాదాపు 70 లక్షల ఎకరాల్లో ఉచిత పంటల బీమా పథకం అమలు చేశారు. అందువల్ల విపత్తుల బారిన పడిన 54.5 లక్షలమంది రైతులకు రూ. 7,802 కోట్లు బీమా పరిహారం లభించింది. కానీ తన ఏలుబడి మొదల య్యాక బాబు వీటన్నిటినీ ఎలా విస్మరించగలిగారు? ఆర్బీకేలను భ్రష్టుపట్టించారు. ఇన్‌పుట్ సబ్సిడీలు అటకెక్కాయి. నిరుడూ, ఈ ఏడాదీ ఈ సబ్సిడీల రూపేణా ఒక్క రూపాయి అందించింది లేదు. బాబు సర్కారు నిర్వాకం వల్ల ఇప్పుడు పంట రుణాలు తీసుకున్న 19 లక్షల మంది రైతులకు మాత్రమే బ్యాంకులు కల్పించిన బీమా సదు పాయం ఉంది. మొంథా వల్ల తీవ్రంగా నష్టపోయిన మిగతా 66 లక్షల మంది రైతులు ఏం కావాలి? 'రైతు భరోసా' పేరు మార్చి 'అన్నదాత సుఖీభవ' అన్నారు. పేరేదైతేనేం... ఈ రెండేళ్లలో ప్రతి రైతుకూ ఇంతవరకూ రూ. 40,000 చొప్పున నగదు అందాలి. కానీ ఇచ్చిందెంత? కేవలం రూ.5,000! అనుభవశాలి చేయాల్సిన పనేనా ఇది?! ప్రభుత్వం నుంచి ఏదో రూపేణా సాయం అందుతుంటే, పంటలకు బీమా సదు పాయం ఉంటే, దిగుబడులకు గిట్టుబాటు ధరలు అందజేస్తే ఇలాంటి కష్టకాలంలో నిండా మునిగిపోయామన్న దిగులు రైతులను ఆవరించేది కాదు. అవన్నీ ఎగ్గొట్టినందుకు దోషిగా నిలబడాల్సింది పోయి రైతులతో ఆయన పరిహాసమాడుతున్నారు. ప్రచార యావ శ్రుతి మించి ఆర్టీజీఎస్ కేంద్రంలో కూర్చుని తుపాను నిలువరించినట్టు తెగ ప్రచారం చేసుకుంటున్నారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలు తిండి, నీళ్లు లేక అలమటిస్తున్నట్టు మీడియాలో వస్తున్న వార్తలు అసలు చూస్తున్నారా? అక్కడక్కడ తూ తూ మంత్రంగా సాయం చేసి చాటుకోవటం తప్ప బాధితులందరికీ అందజేయాలన్న సంకల్పం ఏదీ? కొన్నిచోట్ల వైఎస్సార్ కాంగ్రెస్ తదితర పక్షాలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనటం కొంత ఊరట. ఎన్టీఆర్ జిల్లాలో ఒక పునరావాస కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ అందించిన ఆహారం తీసుకున్నారన్న కక్షతో అక్కడివారిని టీడీపీ పెత్తందార్లు వెళ్లగొట్టిన వైనం తెలుసా? ఇప్పటికైనా మించిపోయింది లేదు. డబుల్ ఇంజన్ సర్కారని చెప్పుకుంటున్నారు గనుక బాధిత రైతులందరికీ తక్షణ సాయం అందించాలి. నష్టం అంచనాలు పక్కాగా ఉండాలి. నష్టపోయినవారికి సాధ్యమైనంత త్వరగా పూర్తి పరిహారం అందేలా చూడాలి.

# 'మూషి'కా నగర నిర్మాణం



నాలుగు శతాబ్దాల పైచిలుకు నాటి మాట. వర్షాలు, వరదలలో చిక్కుకుని ఎలుకలు చచ్చిపోయి ప్లేగువ్యాధి వ్యాపించి హైదరాబాద్ నగర ప్రజలు వందలాదిగా ప్రతి సంవత్సరం చనిపోతుండేవారు. 1591 సెప్టెంబర్లో కురిసిన వర్షాలకు మూసీ నది ఉప్పొంగగా దాని వరదలలో చిక్కుకుని ఎలుకలు చచ్చి ప్లేగు మహమ్మారి వ్యాపించగా ఆనాటి గోల్కొండ నగరంలో వందలాది మంది చనిపోయారని, ఆ బాధా నివారణార్థం ఆనాటి సుల్తాన్ మహమ్మద్ కులీ కుతుబ్షా 1591 అక్టోబర్ 19న చార్మినారుకు శంకుస్థాపన చేసి నూతన నగర నిర్మాణం చేపట్టి ప్లేగుబాధలను నివారించారు. నాలుగు వందల సంవత్సరాల తరువాత 1908 నాటి మూసీ వరదలకు కూడా హైదరాబాదు నగర ప్రజలు వేలాదిగా బలయ్యారు. వరదలలో కొట్టుకుపోయి ఎలుకలు చచ్చి ప్లేగు వ్యాధి వ్యాపించడం అనే సమస్య మరోమారు ఎదురయ్యింది. 1908 నుంచి ప్రతి సంవత్సరం వర్షాలు %-% వరదలు %-% ఎలుకల సమస్యతో ప్లేగువ్యాధి ప్రబలి వందలాది ప్రజలు చనిపోవడం హైదరాబాదులో సాధారణమైపోయింది. ఆనాటి నిజాం ప్రభువు ఎలుకల బాధా నివారణకై ఆధునిక పద్ధతుల్లో హైదరాబాద్ నగర నిర్మాణం %-% అభివృద్ధి %-% సుందరీకరణ పనులు చేపట్టాడని చరిత్ర చెప్తుంది. ఏడవ నిజామ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ పట్టాభిషిక్తుడు అయ్యి కాగానే 1911లో కూడా హైదరాబాదులో ప్లేగు వ్యాధి ప్రబలింది. అందుకు చలించిన నిజామ్ వెంటనే వైద్యులతో కూడిన ఒక నిపుణుల సలహా సంఘాన్ని నియమించి మూసీ వరదలు %-% ప్లేగు వ్యాధి నివారణకై సూచనలు చేయమన్నాడు. ఆ వైద్యుల సలహా సంఘం%ౌ% పట్టణం పాతదైపోయి కిక్కిరిసిన జనాభాతో పారిశుద్ధ్య సమస్యలను ఎదుర్కొంటున్నదని, దేశంలో నాల్గవ స్థానంలో ఉన్న ఈ నగర కీర్తిని పెంచాలంటే నగర నిర్మాణ శాఖను ఏర్పాటు చేసి ఈ కింది నాలుగు పనులను చేపట్టాలని సూచించింది. మొదటిది %-% నదికి ఇరువైపులా కరకట్టల నిర్మాణం: అఫ్జల్ గంజ్ వంతెన నుంచి ముసల్లంజంగ్ వంతెన వరకు మూసీ పొంగి ప్రవహించినా దాని వరద నీరు నగర వీధుల్లోకి రానంత ఎత్తుగా కరకట్టలు నిర్మించాలి. రెండవది %-% పక్కా రోడ్ల నిర్మాణం: అప్పటి వరకు ఉన్న కంకర రోడ్లను తొలగించి హైదరాబాదు (చార్మినార్) నుంచి కాచిగూడ రైల్వే స్టేషన్ వరకు రెండు వరుసల రోడ్లను సిమెంటు లేదా తారుతో వేయాలి. పత్తరఘట్టి రోడ్డును వెడల్పు చేసి, దానికి ఇరువైపులా అసఫ్‌జాహీ శైలి మంటపాలను నిలిపి సుందరీకరణ చర్యలు చేపట్టాలి. మూడవది %-% ఎలుకలు ప్రవేశించకుండా భూగర్భ మురికి కాల్వలు, గృహాల నిర్మాణం: అక్బర్‌జా బజార్, సుల్తాన్ షాహి, నాంపల్లి ప్రాంతాలలో ఇరుకైన పెంకుటిండ్లను తొలగించి, వీధులను వెడల్పు చేసి, గాలి వెలుతురు ప్రవేశించే విశాలమైన పక్కా గృహాలను నిర్మించి బీదసాదలకు చౌకైన అద్దెలకు అందుబాటులోకి తేవాలి. నాల్గవది %-% భూగర్భ మురుగునీటి కాల్వల నిర్మాణం: వర్షాకాలపు వరదల వల్ల ఎలుకలు చచ్చి ప్లేగువ్యాధి వ్యాపించకుండా భూగర్భ మురుగునీటి కాల్వలను నిర్మించాలి. పైన ప్రస్తావించిన విధంగా వైద్యుల సలహా సంఘం సూచించిన నాలుగు పనుల్లో రెండు పనులు ఎలుకల సంబంధ ప్లేగు మహమ్మారి నివారణకు సంబంధించినవి కావడం గమనార్హం. పై సూచనలకు అనుగుణంగా 1913 లో హైదరాబాద్ నగర నిర్మాణ శాఖ ఏర్పడి 1914 నవంబర్ నుంచి 1940 ల వరకు సంవత్సరానికి సుమారు లక్ష రూపాయల చొప్పున నిధులను వెచ్చిస్తూ పై పనులన్నింటిని చేపట్టింది. ఆ పనులు చేపట్టబట్టే తదనంతర కాలంలో ప్లేగుబాధలు తగ్గి ప్రజల ప్రాణాలు రక్షించబడ్డాయి. ఈ విషయమై ఆనాటి (1941లో) నిజాం కాలేజి ప్రొఫెసర్ కురుగంటి సీతారామయ్య తన పుస్తకం' ఆదర్శ ప్రభువు పంచవింశతి వర్ష రాజ్య చరిత్రము'లో ఇలా రాశారు: ప్లేగింక నున్నను, నది మిక్కిలి స్వల్పముగా నుండి, శీఘ్రముగా నిర్మూలించుట కవకాశము కల్గి, వెనుకటివలె పురజనులందరు నిండ్లు వదలి యూరి బైట నుండు స్థితికి తెచ్చుట లేదన్న, శ్రీవారు (నిజాం) ఈ కాలమున చేసిన యత్న ఫలమేనని వేరుగా చెప్పవలెనా? ఆ తరువాత శతాబ్ద కాలంగా హైదరాబాద్ లోని చార్మినార్, కాచిగూడ, సుల్తాన్ షాహి, నాంపల్లి, పత్తరఘట్టి, అఫ్జల్‌గంజ్, ముసల్లంగంజ్ ప్రాంతాలలో కొత్త విశాలమైన వీధి రోడ్లు గాని, ఇండ్లు గాని, మురికి కాలువలు గాని నిర్మించకపోవడం గమనార్హం.

# 11వ డివిజన్ లో కోటిసంతకాల సేకరణ..

**ముఖ్య అతిథిగా పాల్గొన్ననెల్లూరు సిటీ వైసీపీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి**






నెల్లూరు బ్యూరో **(అక్షర విజేత)** : :మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నెల్లూరు సిటీ పరిధిలోని 11వ డివిజన్ ఎన్ టీ ఆర్ నగర్ నందు ఆదివారం నాడు నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలతో 11వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ సంపతి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 11వ డివిజన్ ఇంచార్జ్ సంపతి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు సంతకాల సేకరణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను విడనాడండి-పర్యావరనాన్ని కాపాడండి




**(అక్షర విజేత)** : గోపాలపట్నం:: ప్లాస్టిక్ ను విడనాడండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ గోపాలపట్నం కళా సేవా పీఠం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గోపాలపట్నం ప్రధాన రహదారి లొ ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు నందవరపు సోములు మాట్లాడుతూ గోపాలపట్నం లొ గోపాలపట్నం కళాపీఠం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి పదొ సంవత్సరం లోకి అడుగిడుతున్న సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువులపై అందరూ అవగాహన కలిగి ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం నిషేధిత ప్లాస్టిక్ సంచుల్ని వాడకుండా ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించడం శాస్త్రీయ పద్ధతిలో వాతావరణం ఆరోగ్యాన్ని పొందదంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి కళా సేవాపీఠం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు, గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు ప్రసంగిస్తూ పర్యవరణ పరిరక్షణ పై అందరిలో చైతన్యం రావాలి యువత మరింత ముందుకొచ్చి ప్రకృతిని కాపాడడంలో పాలుపంచుకోవాలని కోరారు,అధ్యక్షులు గోరపల్లి బంగారు రాజు ప్రసంగిస్తూ పర్యావరణాన్ని ప్రేమిద్దాం ఎ మొక్కలు నాటుదాం అనే నినాదాన్ని ప్రతి చోటా వినిపించేటట్టు ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి పీజీ వరకు ప్రతి శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వం ద్వారా చేపట్టేటట్టు తగు చర్యలు తీసుకోవాలని అలాగే మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కూడా చేపట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు,వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గోరకల రామదాసు ప్రసంగిస్తూ నాణ్యతలేని ప్లాస్టిక్ సంచులు నిషేధం తో పాటు పలు పేపర్ టీ గ్లాసులు వల్ల కూడా క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఉన్నాయన్న విషయాన్ని అందరూ గ్రహించాలని అన్నారు, తద్వారా ప్రజలను చైతన్య పరచడం ఎంతో అవసరమని అన్నారు,కళాపీఠం ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కొంతం నూక రాజేశ్వరరావు, రిటైర్డ్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ పి. జాకప్ రాజ్, ప్రభుత్వ రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం. ఎన్. వి. శ్రీనివాస్, కొప్పిశెట్టి వెంకట్, తాండ్రంగి రామారావు, మిద్దె అప్పారావు, కంపర అప్పారావు, కంపర కనకరాజు, బి. రమేష్ వల్లూరి జగదీష్ చంద్రశేఖర్ బల్ల రమణ, నన్నపునేని మల్లిక, కేతు నాగలక్ష్మి మొదలగువారు ప్లాస్టిక్ విడనాడి పర్యావరణాన్ని కాపాడటం పై ప్రసంగించారు,అనంతరం ర్యాలీ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఎల్లపు రమణారావు, అండి బోయిన శ్రీనివాస్, అల్లు నారాయణరావు, డి.ఎస్. నాయుడు, శరగడం మోహన్ కృష్ణ, ఎన్. వి. నరసింహ, మొజ్జాడ అప్పలనాయుడు, పి. శ్రీనివాసరాజు, కంపర కోటేశ్వరరావు, సి .హెచ్. ఎ. రాజు, పి. తాతబాబు, ఏ. సూర్య చంద్రరావు, పాణిగ్రహి, ముదపాక శివ, మల్లీశ్వర ప్రసాదు, బైరి రామారావు, వానపల్లి విజయలక్ష్మి, డబ్బీరు ప్రమీల కుమారి ,పద్మ, పోతుల సత్యవేణి, బండారు లేఖస్పందన, గోరంట్ల దేవి మొదలగు పీఠం సభ్యులు పాల్గొన్నారు.

# కోటిసంతకాల సేకరణకు ముఖ్య అతిధిగా పాల్గొన్న...

**నెల్లూరు సిటీ వైసీపీ ఇంచార్జ్ ఎమ్మెల్సి చంద్రశేఖర్ రెడ్డి, 3డివిజన్ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి.**




,నెల్లూరు బ్యూరో **(అక్షర విజేత)** : :మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నెల్లూరు సిటీ పరిధిలోని 11వ డివిజన్ ఎన్ టీ ఆర్ నగర్ నందు ఆదివారం నాడు 11వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ సంపతి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 3డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిధులగా పాల్గొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయుటవలన వచ్చే నష్టాలను ప్రజలకు వివరించే దిశగా ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని వారు పేర్కొన్నారు.

# ఘనంగా మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతి వేడుకలు



**(అక్షర విజేత)** :నెల్లూరు బ్యూరో : దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతి వేడుకలను నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఆదివారం మేకపాటి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి చిత్రపటానికి తల్లిదండ్రులు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి, మణిమంజరిలు, ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, సోదరులు ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, పృధ్విరెడ్డి, మేకపాటి అభినవ్ రెడ్డి కుటుంబసభ్యులు నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ కుమారుడు మేకపాటి గౌతమ్ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుని ప్రతి ఒక్కరి ప్రేమాభిమానులకు పాత్రుడై అందరి మదిలో జ్ఞాపకంగా నిలిచిపోయారని అన్నారు.గౌతమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఆయన మరుపురాని నేతగా నిలిచిపోయారన్నారు. రాజకీయాల్లో హుందాగా నిలిచారని, రానున్న రోజుల్లో గౌతమ్ రెడ్డి ఆశయ సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామని, ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు అవసరమైన అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

## నివాళులర్పించిన ప్రముఖులు...



దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి జయంతి సందర్భంగా నెల్లూరులోని మేకపాటి నివాసంలో జరిగిన కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై గౌతమ్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీ, వైఎస్సార్సీపీ రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు కోడవలూరు ధనుంజయరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య, పార్లమెంటరీ పరిశీలకులు జంకె వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి, పాళెం సుధీర్ కుమార్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు మేకపాటి అభిమానులు పాల్గొని గౌతమ్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.

# నెల్లూరు నగరంలోని 11 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో రచ్చబండ..

**కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలతో పార్టీ కార్యకర్తల్లో పెరిగిన జోష్**



నెల్లూరు, **(అక్షర విజేత)** : నెల్లూరు బ్యూరో :నెల్లూరు ఎన్టీఆర్ నగర్ 11 వ డివిజన్ ఫోర్ బిట్ సెంటర్ లో డివిజన్ ఇన్ చార్జ్, మహేష్ యాదవ్ కోఆర్డినేటర్ శ్రీను ఆధ్వర్యంలో మొదట.. రచ్చ బండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ పరిశీలకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి వైసిపి రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి కోటేశ్వర రెడ్డి హాజరై.. కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి. కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమాన్ని గురించి ప్రజలకు వివరించి ప్రజల వద్ద నుంచి సంతకాలు సేకరించారు.అనంతరం ఆ ప్రాంతంలోని.. పలు దుకాణాలు, ఇళ్ళ కు.. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైసిపి నేతలతో కలిసి..వెళ్ళి.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన.. కోటి సంతకాల సేకరణ ఉద్యమ కార్యచరణను ప్రజలకు తెలియజేసి.. ప్రజల నుంచి సంతకాలు స్వీకరించారు.ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ముందుండి దిగ్విజయం చేస్తున్నారని అన్నారు.నెల్లూరు నగర నియోజకవర్గం లో లక్ష సంతకాలు సేకరించే దిశగా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలతో ముందుకు పోతుందన్నారు.అందులో భాగంగా ఈరోజు 11వ డివిజన్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని.. ప్రజల నుంచి కూడా కోటి సంతకాల సేకరణ ఉద్యమ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు.11 డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి.. మంచి ఆదరణ కలిగిన డివిజన్ అని.. ఈ డివిజన్లో పార్టీ ఎలాంటి కార్యక్రమం చేపట్టిన.. ప్రజలు చక్కగా పాల్గొని విజయవంతం చేస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో కూడా.. 11వ డివిజన్ లో ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇదే ఆదరణ చూపుతారని భావిస్తూ.. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.డివిజన్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని.. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేసి.. దిగ్విజయం చేయాలని కోరారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం చేయడం వలన జరిగే ఇబ్బందులను వివరించి.. అందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు.



# ప్రతి ఒక్కరికి విజిలెన్స్ అవేర్నెస్ ఉండాలి




తాడేపల్లిగూడెం **(అక్షర విజేత)** : పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రతి ఒక్కరు విజిలెన్స్ అవేర్నెస్ కలిగి ఉండాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఆడిటర్ సిహెచ్ మణీంద్ర పేర్కొన్నారు. స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాల ముగింపు సభలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. దేశ ఆదాయ పన్ను విధానములు పారదర్శకత గురించి మహేంద్ర విద్యార్థులకు వివరించారు. బీవీకే ఉమ కాలేజ్ ప్రిన్సిపాల్ వి గణపతి పుస్తక పఠనం ప్రాముఖ్యతను వివరించారు. రీడర్స్ బుక్ క్లబ్ ఇన్చార్జి గరికపాటి బాపయ్య శర్మ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలను వివరించారు. ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, మహిళా కళాశాల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ముఖ్యఅతిథి మనీంద్రను సన్మానించారు. కార్యక్రమంలో ఏవి లక్ష్మణరావు, కే జనార్ధన్ రావు, వి ఆంజనేయులు, కే శ్రీనివాసరావు, కందుకూరి రాజశేఖర్ గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌతంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.



నెల్లూరు బ్యూరో **(అక్షర విజేత)** : నెల్లూరు డైకాస్ రోడ్డులోని మేకపాటి నివాసంలో దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గౌతమ్ రెడ్డి చిత్రపటానికి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రిగా మేకపాటి గౌతమ్ రెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలను చంద్రశేఖర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

# డైవర్షన్ లో భాగంగానే జోగి రమేశ్ అక్రమ అరెస్ట్

**కాశిబుగ్గ ఆలయంలో తొక్కిసలాటతో 9 మంది భక్తుల మృతి**

**తీవ్రంగా ఖండించి మంగళగిరి వైసిపి ఇన్చార్జ్ వేమారెడ్డి**



మంగళగిరి **(అక్షర విజేత)** : ఏపీలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు వైఫల్యం చెందింది చంద్రబాబు డైవర్షన్ డ్రామాలకు ప్లాన్ చేసుకుంటున్నారు. అని మంగళగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి తాడేపల్లి లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. తప్పులు కప్పిపుచ్చుకునేందుకు వైఎస్సార్సీపీ నేతలపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు.తప్పు చేసిన టీడీపీ నేతలను వదిలేసి వైఎస్సార్సీపీ నేతలను వేధింపులకు గురిచేస్తున్నారు. నకిలీ మద్యం కేసులో ప్లాన్ ప్రకారం మాజి మంత్రి జోగి రమేష్ను ఇరికించారు.నకిలీ మద్యం కేసును సిబిఐ కి ఎందుకు అప్ప చెప్పడం లేదు.నేను ఏ తప్పూ చేయలేదు దుర్గమ్మ సాక్షిగా జోగి రమేష్ ప్రమాణం చేశాడు.మీరెందుకు సత్య ప్రమాణం చేయడం లేదు.కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో తొక్కిసలాటలో పలువురి దుర్మరణం ప్రభుత్వ వైఫల్యం నుంచి డైవర్షన్ కోసమే జోగి రమేష్ను అరెస్ట్ చేశారు.

# భారత మహిళల జట్టు విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రత్యేక వీక్షణ ఏర్పాట్లు





చిలకలూరిపేట **(అక్షర విజేత)** : మాజీ మంత్రి ,ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచనమేరకు క్యాంపు కార్యాలయంలో మహిళలు ఫైనల్ మ్యాచ్ వీక్షించేలా భారీ ఎల్.ఈ.డీ స్క్రీన్ ఏర్పాటు చేసిన కూటమినేతలు. " మహిళల ప్రపంచ కప్ లో ఉత్తమ ప్రదర్శనతో భారత జట్టు ఫైనల్ కు చేరిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో పట్టణంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఫైనల్ మ్యాచ్ వీక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. దక్షిణాఫ్రికాతో జరిగే ఫైనల్ మ్యాచ్ ను వీక్షించడానికి భారీ ఎల్.ఈ.డీ స్క్రీన్ తో పాటు, సౌకర్యవంతమైన కుర్చీలు, తాగునీరు ఏర్పాటు చేయడం జరిగింది. భారతమాత వారసురాళ్లైన మన దేశపు ఆడపడుచులు తలుచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. వారి శక్తియుక్తులు.. ధైర్యసాహసాలు.. ఓర్పు..నేర్పులు దేశాన్ని ప్రగతిపథంలో నిలుపుతున్నాయనే చెప్పాలి.

## భారత మహిళల జట్టుకు విజయాభినందనలు...

మన దేశ గౌరవాన్ని, కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పేలా భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యులు చేస్తున్న పోరాటం, వారి పట్టుదల, ప్రతిభలకు హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. వారు తమ విజయయాత్రను ముగింపు దశకు చేర్చిన ఈ తరుణం ప్రతి భారతీయుడికి ఎంతో ప్రత్యేకం. ఫైనల్ మ్యాచ్ లో వారు దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించి దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి, కూటమినేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి , కొండా వీరయ్య , నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత బాయి , పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి సుజాత కౌన్సిలర్లు కనమర్లపూడి లక్ష్మీ తిరుమల , కంచర్ల కరుణా , నజీమా బేగం గ మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేల స్థావరంపై ఎస్సై పుల్లారావు దాడి



ఎండుగుంపాలెం కోమటినేనివారిపాలెం **(అక్షర విజేత)** : ఎండుగుంపాలెం నుండి కోమటినేనివారిపాలెం వెళ్ళే దారిలో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరంపై నాదెండ్ల ఎస్సై జి. పుల్లారావు నేతృత్వంలో మెరుపు దాడి. ఈ దాడుల్లో 26 ద్విచక్రవాహనాలు, రూ. 19,600 నగదు స్వాధీనం. పోలీసులను చూసి అక్కడి నుండి కొంతమంది పారిపోగా మిగిలిన 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసు స్టేషనుకు తరలింపు ప్రక్రియ కొనసాగుతుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మెగా మెడికల్ క్యాంప్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. కోడెమణ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు..



కావూరు **(అక్షర విజేత)** : చిలకలూరిపేట రూరల్ కావూరు గ్రామంలో పేదవారిని దృష్టిలో పెట్టుకొని ఎవరు ఏ కష్టం ఏ ఇబ్బంది పడకూడదని కొంతమందికి చూయించుకోవడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి కొందరు హాస్పిటల్ కి వెళ్ళలేని పరిస్థితి అలాంటి సందర్భాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కోడేమని ఆధ్వర్యంలో కావూరు గ్రామంలో మెగా వైద్య శిబిరం పెట్టి పేద ప్రజలకు వైద్యం అందించటం అన్ని రకాల వ్యాధులకు చికిత్స చూసే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది.... కావూరు పరిసర ప్రాంత ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు ప్రజల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లప్పుడూ చల్లగా ఉండాలి వారు అధికారంలో ఉంటేనే మాలాంటి పేద ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందుతాయి గత ఐదు సంవత్సరాలు దుర్మార్గులకు పొరపాటున అధికారం ఇస్తే ఎన్ని అవస్థలు పడ్డామో మా కళ్లారా చూసాం అంటూ కావూరు పరిసర ప్రాంత ప్రజలు మాట్లాడారు... కావూరు గ్రామంలో జరిగిన మెగా వైద్య శిబిరంలో ఆ ఊరు గ్రామం చుట్టుపక్కల పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పలు వైద్యం చికిత్స చేయించుకొని ఎంతో ఆనందం వ్యక్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని కొమరలంపాడు చైర్మన్ కోడే హనుమంతు రావు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఎంతగానో కృషి అందించిన నాయకులు చిలకలూరిపేట నియోజకవర్గ సమనయకర్త నెల్లూరు సదాశివరావు చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జవాజి మదన్ మోహన్ . తదితరులు ఈ కార్యక్రమంలో టిడిపిలో జనసేన బిజెపి వివిధ హోదాల్లో తదితరులు పాల్గొన్నారు...



# అలరించిన నృత్యోత్సవాలు



తాడేపల్లిగూడెం **(అక్షర విజేత)** :పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: కార్తీక మాసం సందర్భంగా తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెంలోని బాలా త్రిపుర సుందరి పీఠం లో విజయవాడకు చెందిన శ్రీ మువ్వగోపాల కల్చర్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస నృత్యోత్సవ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 300 మంది కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ కళ దైవ స్వరూపమని ఎన్నో జన్మల సుకృతం ఉంటే తప్ప కల అబ్బదన్నారు. అమ్మవారి వేషధారణలో చిన్నారుల ప్రదర్శన అద్భుతంగా ఉందని కొనియాడారు.

# చట్ట ప్రకారమే జోగి రమేష్ అరెస్ట్

అమ్మాయిల వారం విజయవాడ రూరల్ రిపోర్టర్ **(అక్షర విజేత)** : సాక్ష్యాత్తు అద్దేపల్లి స్వయంగా జోగి కుట్రను బహిర్గతం చేశాడు ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ ను సిట్ అధికారులు చట్ట ప్రకారం అరెస్ట్ చేశారని, ఇందులో ఎటువంటి కక్షలు, కార్పణ్యాలు లేవని, డైవర్షన్ పాలిటిక్స్ కానే కాదని తెలుగుదేశం పార్టీ నాయకులు స్పష్టం చేశారు.మైలవరం లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం తయారీ వెలుగులోకి వచ్చిన నాటి నుంచి కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.ఇందులో కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా సమగ్ర దర్యాప్తు నివేదికల ఆధారంగా చర్యలు చేపట్టిందన్నారు.అలాగే నకిలి మద్యం ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధనరావు స్వయంగా జోగి రమేష్ పాత్ర గురించి చెప్పిన వీడియో బయటకు రాక ముందు నుంచే గుమ్మడికాయలు దొంగ ఎవడు అంటే భుజాలు తడుముకున్నట్లు జోగి రమేష్ ప్రవర్తన ఉందన్నారు.అద్దేపల్లి తో సంబంధాలు, లావాదేవీలు ఉండబట్టే జోగి రమేష్ తనను ఈ కేసులో అరెస్ట్ చేస్తారని ఊహించి ముందు నుంచే ఇదే విషయాన్ని పలు సార్లు మీడియా ముందు చెప్పాడని అన్నారు.అప్పటివరకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు పై బురద జల్లుతూ అద్దేపల్లి వీడియో బయటకు రావడంతో పరాభవం ఎదురైందన్నారు.అద్దేపల్లి వీడియో బయటికి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు పై నకిలి మద్యం ఆరోపణలు ఆపేసి, అప్పటినుంచి చంద్రబాబు,లోకేష్ పై సవాళ్లు చేస్తూ, దేవుని ఎదుట ప్రమాణాలు అంటూ జోగి రమేష్ మరో కొత్త పల్లవి అందుకున్నాడన్నారు.జోగి రమేష్ చేయాల్సిందంతా చేసి తప్పును ప్రభుత్వంపై రుద్దటానికి వేసిన ప్లాన్ బెడిసికొట్టిందన్నారు. ఈ క్రమంలో బీసీ కార్డును వాడి, రంగా అభిమాని అంటూ రకరకాలుగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడినట్లు పేర్కొన్నారు.దీనిపై నిశితంగా పరిశీలించి దర్యాప్తు చేసిన సిట్ అధికారులు అద్దేపల్లితో పాటు నిందితులను కస్టడీలోకి తీసుకుని వారం రోజుల పాటు విచారించిన తర్వాత తగు ఆధారాలతో జోగిని అరెస్టు చేశారని అన్నారు.అసలు వైకాపా హయాంలో జోగి మంత్రిగా ఉన్ననాటి నుంచే నకిలిమద్యం తయారీ చేసినట్లు అద్దేపల్లి విచారణలో పేర్కొన్నాడని అన్నారు. అతను ఆఫ్రికా వెళ్ళే ముందు కూడా జోగిని కలిసి వెళ్లాడని పేర్కొన్నారు.ఇన్ని తప్పులు చేసినా జోగి రమేష్ బుకాయిస్తూ తప్పును కూటమి ప్రభుత్వంపై నెట్టి, రాజకీయంగా తనకు అనుకూలంగా మార్చుకోవడానికి యత్నించాడని అన్నారు. ఇందుకోసం తన కుటుంబాన్ని కూడా రోడ్డుకు ఈడ్చాడన్నారు.జోగి రమేష్ అరెస్ట్ ఉద్దేశ్యం పూర్వకంగా జరగలేదని, నకిలీమద్యం కేసులో ప్రధాన సూత్రధారి జోగి రమేష్ కాబట్టే అరెస్ట్ జరిగిందన్నారు. ఇది అవినీతి వైసీపీ ప్రభుత్వం కాదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో అవినీతికి తావు లేదన్నారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మైలవరం నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురించి కూడా ఎన్నో తప్పుడు ఆరోపణలు జోగి రమేష్ చేశాడన్నారు.జోగి రమేష్ ఎంత చించుకున్నా నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిమ్, మైనారిటీ నాయకులు అందరూ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వెంటే నిలిచారని అన్నారు.పేదల రక్తాన్ని జలగలా పీల్చే నక్కజిత్తుల జోగి రమేష్ ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొన్న నాటి నుంచి గౌడ కులాన్ని, రంగా అభిమానులను సైతం కూడా రెచ్చగొట్టే విధంగా మాట్లాడినట్లు పేర్కొన్నారు.జోగి రమేష్ చిల్లర వ్యక్తి... అతనివి చిల్లర రాజకీయాలు అని అన్నారు.ఇతను సంస్కార హీనుడు అన్నారు.వైసీపీ ఆరోపిస్తున్న విధంగా డైవర్షన్ పాలిటిక్స్ ఇందులో ఏమీ లేదన్నారు. ప్రజలంతా వాస్తవాలు గ్రహించాలని కోరారు.మంత్రిగా ఎన్నో కుట్రలు, కుతంతాలు చేసిన జోగి రమేష్ అరెస్టు కుట్రలు చేసే రాజకీయ నాయకులకు గుణపాఠం కావాలన్నారు.



## ఉద్యోగ కల్పనలో దూసుకుపోతున్న ఎలక్ట్రానిక్స్ వచ్చే మూడేండ్లలో కోటి ఉద్యోగాలు



ఉద్యోగ కల్పనలో ఎలక్ట్రానిక్స్ రంగం దూసుకుపోతున్నది. వచ్చే మూడేండ్లలో ఈ రంగంలో 1.2 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని టీమ్‌లీజ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వీరిలో 30 లక్షల మంది ప్రత్యక్షంగాను, మరో 90 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొంది. ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నవారిలో 10 లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ ప్రొఫెషనల్స్, 2 లక్షల మంది కృత్రిమ మేధస్సు, మెషిన్‌లెర్నింగ్, డాటా సైన్సెస్, నాన్-టెక్నికల్ విభాగానికి చెందిన 90 లక్షల మందికి ఉపాధి లభించనున్నది.

**ఇంకా చదవల్సిన వార్తలు**

**రిలయన్స్ చేతికి కార్కినోస్**

దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థయైన ఆర్ఎస్‌బీవీఎల్ ..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవలను మరింత విస్తరించడంలో భాగంగా కార్కినోస్‌ను కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ రూ.375 కోట్లు. జూలై 24, 2020లో ప్రారంభమైన కార్కినోస్..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవల్లో భాగంగా రోగ నిర్ధారణ, నిర్వహణ, అలాగే క్యాన్సర్‌ను ముందుగా గుర్తించే టెక్నాలజీ సేవలను అందిస్తున్నది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను సంస్థ టర్నోవర్ రూ.22 కోట్లుగా ఉన్నది. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా 60 ఆసుపత్రులతో ఒప్పందం కుదుర్చుకొని వైద్య సేవలు అందిస్తున్నది.

## ఫండ్లలో మహిళా ఇన్వెస్టర్ల జోరు ఏడాదిలో రెండున్నర రెట్లు పెరిగిన సంఖ్య



దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో మహిళా పెట్టుబడిదారులు భారీగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరంలో చిన్న, మధ్యస్థాయి నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారని, గడిచిన ఏడాదికాలంలో వీరి సంఖ్య రెండున్నర రెట్లు పెరిగినట్లు ఆన్‌లైన్ బ్రోకరేజ్ సంస్థ గ్రోవ్ తెలిపింది. మహిళల్లో ఆర్థిక స్వావలంభన పెరుగుతున్నదని, ముఖ్యంగా పట్టణ, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలతోపాటు చిన్న స్థాయి నగరాల్లో సైతం 140 శాతం పెరిగిందని, దీంతో వీరు ఈక్విటీ మార్కెట్లతోపాటు ఎంఎఫ్ మార్కెట్లలో విరివిగా పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించింది. మిగతా రంగాలకు దూరంగా ఉంటున్న మహిళలు..ఈక్విటీ, ఫండ్లలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు, ఈ ఏడాది కోటి మందికి పైకి చేరుకున్నారని గ్రోవ్ కో-ఫౌండర్, సీఈవో లలిత్ కేశ్రా తెలిపారు. గడిచిన ఏడాదికాలంలో మెట్రో, టైర్-1,2,3 నగరాల్లో ఫండ్లలో పెట్టుబడులు పెట్టే మహిళలు 100 శాతం చొప్పున పెరిగారు. నగరాల వారీగా చూస్తే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పూణె, లక్నో, అహ్మదాబాద్, జైపూర్ వంటి మెట్రో నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేశారు. అలాగే పురుషుల కంటే సిప్‌లలో మహిళలు అత్యధికంగా పెట్టుబడులు పెట్టడం విశేషం. ఈ ఏడాది మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఏయూఎం రూ.17 లక్షల కోట్ల మేర పెరిగిందని ఆంఫీ తెలిపింది. డిసెంబర్ 2023లో రూ.50.79 లక్షల కోట్లుగా ఉన్న ఫండ్ ఆస్తుల విలువ ప్రస్తుతం రూ.68 లక్షల కోట్లకు చేరుకున్నది. అలాగే గత నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లో కొత్తగా 42.76 లక్షల మంది చేరారు. అలాగే గడిచిన నాలుగేండ్లుగా ప్రతియేటా 3 కోట్ల డీమ్యాట్ ఖాతాలు ప్రారంభిస్తున్నారు.

## మూడేండ్లలో 1.2 కోట్ల ఎలక్ట్రానిక్స్ కొలువులు తేల్చేసిన టీం లీజ్



వచ్చే మూడేండ్లలో (2027 నాటికి) దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో 1.2 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని ఓ అధ్యయనం తెలిపింది. అందులో 30 లక్షలు ప్రత్యక్షంగా, 90 లక్షల ఉద్యోగాలు పరోక్షంగా లభిస్తాయని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. ప్రత్యక్ష ఉద్యోగ నియామకాల్లో సుమారు పది లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ సర్టిఫైడ్ నిపుణులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాల్లో నైపుణ్యం కలిగిన వారు రెండు లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. నాన్ టెక్నికల్ ఉద్యోగాల్లో 90 లక్షల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పాటునిస్తుందని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తులను తయారు చేయాలని ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేదించాలని వచ్చే ఐదేండ్లలో ఎలక్ట్రానిక్స్ రంగం ఐదు రెట్లు తప్పనిసరిగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. తద్వారా 400 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తుల తయారీకి గల గ్యాప్ భర్తీ అవుతుందని అంచనా వేసింది. ప్రస్తుతం 101 బిలియన్ డాలర్ల విలువ గల మొబైల్ ఫోన్లు 43 శాతం, 12 శాతం చొప్పున కన్జ్యూమర్, ఇండస్ట్రీయల్ ఎలక్ట్రానిక్స్, 11 శాతం ఎలక్ట్రానిక్ కాంపొనెంట్స్ తయారు చేస్తోంది ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ. వీటితోపాటు 8 శాతం ఆటో ఎలక్ట్రానిక్స్, మూడు శాతం ఎల్ఈడీ లైటింగ్, ఒక శాతం వేరబుల్స్ అండ్ ఇయరబుల్స్, ఒకశాతం పీసీబీఏస్ తయారు చేయాల్సి ఉంటుంది. త్వరితగతిన భారత్ ఎలక్ట్రానిక్ రంగం గ్లోబల్ ఎలక్ట్రానిక్ హబ్ గా అవతరిస్తోంది. గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ లో భారత్ వాటా 3.3 శాతం కాగా, విదేశాలకు 2022-23లో భారత్ వాణిజ్య ఎగుమతుల్లో 5.3 శాతం ఎలక్ట్రానిక్ ఉత్పత్తులేనని టీం లీజ్ డిగ్రీ అప్రెంటిస్ షిప్ చీఫ్ స్ట్రాటర్జీ ఆఫీసర్ సుమిత్ కుమార్ తెలిపారు.

## జనవరి 6న భారత్ మార్కెట్లో రెడ్‌మీ 14సీ 5జీ ఆవిష్కరణ ఇవీ స్పెషిఫికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రెడ్‌మీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌ను భారత్ తోపాటు సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించేందుకు ముహూర్తం ఖరారు చేసింది. 2025 జనవరి ఆరో తేదీన భారత్ మార్కెట్లో ఆవిష్కరిస్తారు. రెడ్‌మీ 14 ఆర్ 5జీ ఫోన్‌ను పోలి ఉండే రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్‌లో లార్జ్, సెంటర్డ్ సర్క్యులర్ రేర్ కమెరా మాడ్యూల్ ఉంటుంది. ఏఐ బ్యాక్డ్ 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా సెన్సర్ తోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ ఉంటాయి. రెడ్‌మీ కంపెనీ వెబ్‌సైట్‌తోపాటు అమెజాన్‌లో ఈ ఫోన్ లభ్యం అవుతుంది. రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ బ్లాక్, బ్లూ, పర్పుల్ కలర్ ఆప్షన్లలో లభిస్తుందని భావిస్తున్నారు. సెక్యూరిటీ కోసం ఫింగర్ ప్రింట్ సెన్సర్ కూడా ఉంటుంది. 6.88 అంగుళాల ఎల్‌సీడీ ప్యానెల్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ ఉంటుంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ప్రాసెసర్ తో వస్తుంది. 18 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హైపర్ ఓఎస్ పై పని చేస్తుంది. 50-మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. ఈ ఫోన్ రూ.12 వేల లోపు ధరకే లభిస్తుందని భావిస్తున్నారు. ఇంకా రెడ్‌మీ తన రెడ్‌మీ 14సీ 5జీ ఫోన్ ధర వివరాలు వెల్లడించలేదు.

# టెలికం సంస్థలకు ఇక్కట్లే టారీఫ్‌ల పెంపుతో కొత్త ఏడాదిలో సవాళ్లే !

### శాట్కామ్ సర్వీసెస్‌తో ధరల యుద్ధానికి అవకాశం



దేశీయ ప్రైవేట్ టెలికం సంస్థలకు కొత్త ఏడాదిలో ప్రధానంగా రెండు సవాళ్లు ఎదురుకావచ్చన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ ఏడాది ఆయా టెలికం కంపెనీలు టారీఫ్‌లను పెంచిన విషయం తెలిసిందే. అయితే ఇది రివర్స్ ఫైర్ అయిందన్న సంకేతాలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రధాన టెలికం సంస్థల నుంచి కస్టమర్లు ఇతర సంస్థల్లోకి మారిపోతున్నారు. దీంతో వచ్చే ఏడాదీ ఈ జంపింగ్‌లుంటాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నిజానికి ఇప్పటికే రిచార్జ్ ప్లాన్ల ధరలు ఠారెత్తిస్తున్నాయి. అయినప్పటికీ ఖర్చులు పెరిగాయన్న కారణాలతో టెలికం ఆపరేటర్లు ధరల భారాన్ని కస్టమర్లపై మోపుతూనే ఉన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మధ్యలో ధరలు మరింత పెరగడంతో సబ్‌స్క్రైబర్ల సంఖ్య పెద్ద ఎత్తునే పడిపోయింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో చార్జీలు 10 నుంచి 26 శాతం మేర పెరిగాయి. దీంతో ఆయా సంస్థలు 2.6 కోట్ల కస్టమర్లను కోల్పోయాయని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. మరోవైపు దాదాపు 68 లక్షల కస్టమర్లు ప్రభుత్వ రంగ టెలికం సంస్థ బీఎస్‌ఎన్‌ఎల్ కనెక్షన్‌ను తీసుకున్నట్టు తేలింది. ఇప్పటికీ బీఎస్‌ఎన్‌ఎల్ 3జీ సర్వీసులనే ఇస్తుండగా, 4జీ సేవల విస్తరణ పనుల్లో ఉండటం గమనార్హం. అయినప్పటికీ కొత్త కస్టమర్లు వస్తున్నారంటే ధరల భారం ఏ స్థాయిలో ప్రైవేట్ కంపెనీలకు ప్రతికూలంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.

**శాట్కామ్‌ల ఎంట్రీతో..**

వచ్చే ఏడాది శాటిలైట్ ఆధారిత సేవల సంస్థలతోనూ టెలికం కంపెనీలకు మార్కెట్‌లో భారీగానే పోటీ ఉండొచ్చన్న అంచనాలున్నాయి. ప్రధానంగా ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ రాకతో ప్రస్తుతం టెలికం సంస్థలకు పెద్ద ఎత్తున ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న డాటా వ్యాపారానికి ఎదురుదెబ్బేనన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. శాట్కామ్ సర్వీసులతో ధరల యుద్ధానికి వీలుందని, డాటా ధరలు ఇంకా పడిపోవచ్చని చెప్తున్నారు. ఇదే గనుక జరిగితే ప్రైవేట్ రంగ టెలికం సంస్థలకు నష్టాలే. 5జీ సేవలను దేశవ్యాప్తంగా విస్తరిస్తూపోతున్న టెల్కోలు.. అందుకోసం రూ.70వేల కోట్లదాకా పెట్టుబడులు పెట్టాయి.

# అదిరిపోయే లుక్‌లో మారుతి కొత్త కార్లు 2025లో వచ్చేస్తున్నాయి




### 2025లో నాలుగు కార్లను విడుదల చేయనున్న సంస్థ

కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. ఇప్పటికే కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్న సంస్థ..కొత్త ఏడాదిలో నయా మాడళ్లను విడుదల చేయబోతున్నది. ఢిల్లీ వేదికగా జరగనున్న వాహన పండుగలో ఈ కొత్త మాడళ్లను ప్రదర్శిస్తున్నది. వీటిలో తొలి ఎలక్ట్రిక్ వాహనంతోపాటు మూడు ఎస్‌యూవీ మాడళ్లు ఉన్నాయి.

**వీటి వివరాలు..**

మారుతి ఈ-విటారా:దేశీయంగా ఈవీ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని మారుతి కూడా ఈ మాడళ్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. వచ్చే నెలలో 17 నుంచి 22 వరకు ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో తన తొలి ఈ-విటారాను ప్రదర్శించబోతున్నట్లు తెలుస్తున్నది. 49 కిలోవాట్లు, 61 కిలోవాట్ల బ్యాటరీ సామర్థ్యంతో రూపొందించిన ఈ కారు ధర రూ.22 లక్షల స్థాయిలో ఉంటుందని అంచనా. సింగిల్ చార్జింగ్‌తో 550 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 10.25 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోసిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, 360-డిగ్రీల కెమెరా వంటి ఫీచర్స్ ఉన్నాయి.

**నయా గ్రాండ్ విటారా**

కాంప్యాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయడానికి నయా గ్రాండ్ విటారాను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. వచ్చే ఏడాది జూన్‌లో ప్రవేశపెట్టనున్న ఈ కారును సరికొత్తగా తీర్చిదిద్దినట్లు,ముఖ్యంగా ఇంటీరియర్ డిజైనింగ్, డ్యాష్‌బోర్డ్, ఐదు-ఏడుగురు కూర్చోవడానికి విధంగా డిజైన్ చేసింది.

**కొత్త బాలెనో**

ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనోను మరింత ఆధునీకరించి విడుదల చేయడానికి సిద్ధమైంది మారుతి. మార్చి నెలలో అందుబాటులోకి రానున్న ఈ కారులో అతిపెద్ద టచ్‌స్క్రీన్, ఫుల్ డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే,సింగిల్-ప్యాన్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఫోన్ చార్జర్, టైర్-ప్రెషర్ మానటరింగ్ సిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో తీర్చిదిద్దింది.

**అప్‌గ్రేడ్ బ్రెజ్జా**

మూడేండ్ల క్రితం అందుబాటులోకి తీసుకొచ్చిన బ్రెజ్జాను మళ్లీ ఆధునీకరించి మార్కెట్లో విడుదల చేయబోతున్నది సంస్థ. స్కోడా కైలాక్, కియా సైరోస్‌ల నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి ఈ నయా మాడల్‌ను తెస్తున్నది.

# ఇన్వెస్టర్లకు లాభాల పంట బంగారం గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై రిటర్న్స్ ఎంతో తెలుసా



బంగారం అన్నా, బంగారం ఆభరణాలు అన్నా, వెండి అన్నా భారతీయులకు ఎంతో ఇష్టం. పండుగలు, కుటుంబ వేడుకలు, ఇతర పర్వదినాల సందర్భంగా భారతీయ మహిళలు బంగారం కొనుగోలుకు మొగ్గుచూపుతుంటారు. వీలు కాకుంటే ఉన్న బంగారం ఆభరణాలే ధరించడానికి ఉత్సుకత ప్రదర్శిస్తుంటారు. రోజురోజుకు ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న నేపథ్యంలో పెట్టుబడులకు ప్రత్యామ్నాయ మార్గంగా కూడా బంగారం నిలుస్తోంది. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీన తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.63,870 పలికింది. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లలో తులం బంగారం ధర రూ.79,200లకు చేరుకుంది. అంటే దాదాపు 24 శాతం బంగారం ధర పెరిగింది. ఇక కిలో వెండి ధర జనవరి ఒకటో తేదీన రూ.80 వేల వద్ద తచ్చాడితే శుక్రవారం రూ. 91,700 పలుకుతోంది. అంటే వెండి కొనుగోళ్లపై 16 శాతం రిటర్న్స్ లభిస్తున్నాయన్న మాట

**గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై 20 శాతం రిటర్న్స్**


బంగారం దిగుమతులను నిరుత్సాహ పర్చడానికి కేంద్రం ఈటీఎఫ్ లు తీసుకొచ్చింది. ఫిజికల్ బంగారంతోపాటు డిజిటల్ బంగారంగా భావించే గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులపై ఇన్వెస్టర్లకు ఈ ఏడాది దాదాపు 20 శాతం రిటర్న్స్ అందించాయి. ఇక వెండి ఈటీఎఫ్స్ మీద 19.66 శాతం రిటర్న్స్ లభించాయి. వివిధ బ్యాంకులు, సంస్థలు నిర్వహించిన ఈ ఈటీఎఫ్ ఫండ్స్ 31 వరకూ ఉన్నాయి. గోల్డ్ ఈటీఎఫ్స్‌ల్లో అత్యధికంగా హెచ్డీఎఫ్సీ గోల్డ్ ఈటీఎఫ్ నుంచి 20.30 శాతం రిటర్న్స్ వస్తే, ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ 20.29 శాతం లాభాలు గడించి పెట్టింది. ఎస్బీఐ గోల్డ్ ఈటీఎఫ్ 19.94 శాతం, యాక్సిస్ గోల్డ్ ఈటీఎఫ్ కనిష్టంగా 19.66 శాతం రిటర్న్స్ మాత్రమే ఇన్వెస్టర్లకు అందించింది. ఇక 17 సిల్వర్ ఈటీఎఫ్ ల్లోనూ హెచ్డీఎఫ్సీ సిల్వర్ ఈటీఎఫ్ మొదటి వరుసలో నిలిచింది. హెచ్డీఎఫ్సీ సిల్వర్ ఈటీఎఫ్ లో పెట్టుబడులపై అత్యధికంగా 22.02 శాతం, నిప్పన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ 20.33 శాతం, యూటీఐ సిల్వర్ ఈటీఎఫ్ 18.46 శాతం రిటర్న్స్ అందించాయి. జాతీయంగా, అంతర్జాతీయంగా బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరల పెరుగుదలకు అనుగుణంగా ఈటీఎఫ్ విలువ కూడా పెరుగుతుంది.2023లో గోల్డ్ ఈటీఎఫ్ లు సరాసరి 13 శాతం రిటర్న్స్ అందిస్తే, సిల్వర్ ఈటీఎఫ్ ల నుంచి ఇన్వెస్టర్లు 4.17 శాతం లాభాలు సంపాదించారు.

# బ్యాంకింగ్, ఆటో షేర్ల దన్ను



బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లైన బీఎసఈ సెన్సెక్స్, ఎన్ఎసఈ నిఫ్టీ శుక్రవారం బ్యాంకింగ్, ఆటోమొబైల్ షేర్ల దన్నుతో లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 226.59 పాయింట్ల లాభంతో 78,699.07 పాయింట్ల వద్ద ముగియగా నిఫ్టీ 63.20 పాయింట్లు లాభపడి 23,813.40 పాయింట్ల వద్ద క్లోజైంది. వారం మొత్తానికి చూస్తే సెన్సెక్స్ 657.48 పాయింట్లు, నిఫ్టీ 225.90 పాయింట్ల మేరకు లాభపడింది.

## కొంపముంచిన వాట్సాప్ మెస్సేజ్.. రూ.22కోట్ల ఐటీ నోటీసు.. చివరకు ట్విస్ట్ అదుర్స్..




ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తికి వాట్సాప్ చాట్ ఆధారంగా నోటీసులు రావడం చర్చనీయాంశంగా మారింది. ఓ వ్యక్తి మొబైల్‌లో లభించిన చాట్ ఆధారంగా అధికారులు రూ.22కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఈ నోటీసులు పంపించారు. దీంతో సదరు వ్యక్తి అవాక్కయ్యాడు. తాను ఎలాంటి పెట్టుబడులు పెట్టలేదని తెలిపారు. చివరకు ట్రిబ్యునల్ ఏం తీర్పు ఇచ్చిందంటే..?కొంపముంచిన వాట్సాప్ మెస్సేజ్.. రూ.22కోట్ల ఐటీ నోటీసు.. చివరకు ట్విస్ట్ అదుర్స్..ఒక సాధారణ వాట్సాప్ చాట్‌ను ఆధారం చేసుకొని.. ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తికి ఐటీ నోటీసులు వచ్చాయి. ఏకంగా రూ.22 కోట్ల విలువైన వెల్లడించని పెట్టుబడులు పెట్టారని ఆరోపిస్తూ ఐటీ శాఖ నోటీసు పంపడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే సరైన ఆధారాలు లేనందున ఈ మొత్తాన్ని కొట్టివేస్తూ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ సంచలన నిర్ణయం తీసుకుంది.వాట్సాప్ ఆధారంగా..ఐటీ అధికారులు ఒక రియల్ ఎస్టేట్ కంపెనీపై దాడులు నిర్వహించినప్పుడు.. డాక్యుమెంట్స్‌తో పాటు అక్కడున్న వ్యక్తి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్ నుంచి కొన్ని కీలకమైన వాట్సాప్ మెస్సేజులు, ఎన్వలప్‌లు అధికారులకు లభ్యమయ్యాయి. ఈ చాట్‌లలో పెట్టుబడి, వడ్డీ వివరాలు ఉన్నాయని, ఒక ఎన్వలప్‌పై ఢిల్లీకి చెందిన ఆ వ్యక్తి పేరు కూడా ఉందని ఐటీ శాఖ తెలిపింది. దీని ఆధారంగా ఆ వ్యక్తి ఒక ప్రైవేట్ కంపెనీతో హామీ ఇచ్చిన రిటర్న్ స్కీమ్‌లో రూ.22 కోట్లు నగదు పెట్టుబడి పెట్టారని అధికారులు నిర్ధారించారు.ఈ క్రమంలో ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 153%జ%, 69 కింద చర్యలు చేపట్టారు. పన్ను, వడ్డీని డిమాండ్ చేస్తూ అతనికి నోటీసులు ఇచ్చారు. నోటీసు అందుకున్న వ్యక్తి ఐటీ శాఖ ఆరోపణలను ఖండించారు. తాను ఎటువంటి పెట్టుబడులు పెట్టలేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వాట్సాప్ తన ఫోన్ నుండి కాకుండా ఇతరుల నుంచి వచ్చిన డేటా కాబట్టి ఖచ్చితమైన రుజువు లేకుండా వాటిని సాక్ష్యంగా పరిగణించలేమని ఆయన వాదించారు. తన పేరును తప్పుగా ఆపాదించారని తెలిపారు.కేసు కొట్టేసిన ట్రిబ్యునల్ ఈ కేసుపై ఢిల్లీ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ సమగ్ర దర్యాప్తు నిర్వహించింది. ఐటీ శాఖ సమర్పించిన డిజిటల్ డేటాలో ఎటువంటి ఖచ్చితమైన ఆధారాలు లేదా సంతకాలు లేవు. పేర్కొన్న ఎన్వలప్‌లలో వ్యక్తి పేరు స్పష్టంగా లేదు. లావాదేవీలు నిజంగా జరిగాయని నిరూపించడానికి ఎటువంటి పత్రాలు లేదా ఒప్పందాలు లేవు. వీటిని పరిగణలోకి తీసుకున్న ట్రిబ్యునల్.. కేసును కొట్టేసింది. వాట్సాప్ చాట్‌ల వంటి ఎలక్ట్రానిక్ డేటాను వ్యక్తి ధృవీకరించడం లేదా ఇతర డాక్యుమెంట్లు ఉంటేనే సాక్ష్యంగా పరిగణించడానికి అవకాశం ఉంటుందని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. ఈ తీర్పు డిజిటల్ డేటా వినియోగం, పన్ను చట్టాల అమలు, పౌరుల ప్రైవసీ విషయంలో ఒక మైలురాయిగా నిలిచింది.కొంపముంచిన వాట్సాప్ మెస్సేజ్.. రూ.22కోట్ల ఐటీ నోటీసు.. చివరకు ట్విస్ట్ అదుర్స్..ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తికి వాట్సాప్ చాట్ ఆధారంగా నోటీసులు రావడం చర్చనీయాంశంగా మారింది. ఓ వ్యక్తి మొబైల్‌లో లభించిన చాట్ ఆధారంగా అధికారులు రూ.22కోట్లు పెట్టుబడులకు సంబంధించిన ఈ నోటీసులు పంపించారు. దీంతో సదరు వ్యక్తి అవాక్కయ్యాడు. తాను ఎలాంటి పెట్టుబడులు పెట్టలేదని తెలిపారు. చివరకు ట్రిబ్యునల్ ఏం తీర్పు ఇచ్చిందంటే..?ఒక సాధారణ వాట్సాప్ చాట్‌ను ఆధారం చేసుకొని.. ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తికి ఐటీ నోటీసులు వచ్చాయి. ఏకంగా రూ.22 కోట్ల విలువైన వెల్లడించని పెట్టుబడులు పెట్టారని ఆరోపిస్తూ ఐటీ శాఖ నోటీసు పంపడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే సరైన ఆధారాలు లేనందున ఈ మొత్తాన్ని కొట్టివేస్తూ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ సంచలన నిర్ణయం తీసుకుంది.వాట్సాప్ ఆధారంగా..ఐటీ అధికారులు ఒక రియల్ ఎస్టేట్ కంపెనీపై దాడులు నిర్వహించినప్పుడు.. డాక్యుమెంట్స్‌తో పాటు అక్కడున్న వ్యక్తి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్ నుంచి కొన్ని కీలకమైన వాట్సాప్ మెస్సేజులు, ఎన్వలప్‌లు అధికారులకు లభ్యమయ్యాయి. ఈ చాట్‌లలో పెట్టుబడి, వడ్డీ వివరాలు ఉన్నాయని, ఒక ఎన్వలప్‌పై ఢిల్లీకి చెందిన ఆ వ్యక్తి పేరు కూడా ఉందని ఐటీ శాఖ తెలిపింది. దీని ఆధారంగా ఆ వ్యక్తి ఒక ప్రైవేట్ కంపెనీతో హామీ ఇచ్చిన రిటర్న్ స్కీమ్‌లో రూ.22 కోట్లు నగదు పెట్టుబడి పెట్టారని అధికారులు నిర్ధారించారు.ఈ క్రమంలో ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లు 153%జ%, 69 కింద చర్యలు చేపట్టారు. పన్ను, వడ్డీని డిమాండ్ చేస్తూ అతనికి నోటీసులు ఇచ్చారు. నోటీసు అందుకున్న వ్యక్తి ఐటీ శాఖ ఆరోపణలను ఖండించారు. తాను ఎటువంటి పెట్టుబడులు పెట్టలేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వాట్సాప్ తన ఫోన్ నుండి కాకుండా ఇతరుల నుంచి వచ్చిన డేటా కాబట్టి ఖచ్చితమైన రుజువు లేకుండా వాటిని సాక్ష్యంగా పరిగణించలేమని ఆయన వాదించారు. తన పేరును తప్పుగా ఆపాదించారని తెలిపారు.కేసు కొట్టేసిన ట్రిబ్యునల్‌ఈ కేసుపై ఢిల్లీ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ సమగ్ర దర్యాప్తు నిర్వహించింది. ఐటీ శాఖ సమర్పించిన డిజిటల్ డేటాలో ఎటువంటి ఖచ్చితమైన ఆధారాలు లేదా సంతకాలు లేవు. పేర్కొన్న ఎన్వలప్‌లలో వ్యక్తి పేరు స్పష్టంగా లేదు. లావాదేవీలు నిజంగా జరిగాయని నిరూపించడానికి ఎటువంటి పత్రాలు లేదా ఒప్పందాలు లేవు. వీటిని పరిగణలోకి తీసుకున్న ట్రిబ్యునల్.. కేసును కొట్టేసింది. వాట్సాప్ చాట్‌ల వంటి ఎలక్ట్రానిక్ డేటాను వ్యక్తి ధృవీకరించడం లేదా ఇతర డాక్యుమెంట్లు ఉంటేనే సాక్ష్యంగా పరిగణించడానికి అవకాశం ఉంటుందని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. ఈ తీర్పు డిజిటల్ డేటా వినియోగం, పన్ను చట్టాల అమలు, పౌరుల ప్రైవసీ విషయంలో ఒక మైలురాయిగా నిలిచింది.

## మన దేశంలో ప్రజలు పన్ను చెల్లించని రాష్ట్రం ఏదో తెలుసా..?




ఉత్తర భారతదేశంలోని ఈ రాష్ట్రం పన్ను రహిత రాష్ట్రం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(%ఖీ%), ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 10(26) ప్రకారం.. ఈ రాష్ట్ర ప్రజలు వారి ఆదాయంతో సంబంధం లేకుండా ఆదాయపు పన్ను చెల్లించకుండా పూర్తిగా మినహాయింపు పొందారు..ఖీతీవవ కీఘవ%: భారతదేశంలో ఇతర దేశాల మాదిరిగానే పన్ను వ్యవస్థ ఉంది. భారతదేశంలో ఆదాయపు పన్ను అనేది వ్యక్తులు, వ్యాపారాలు, ఇతర సంస్థలు సంపాదించిన ఆదాయంపై భారత ప్రభుత్వం విధించే ప్రత్యక్ష పన్ను. ఆదాయపు పన్ను చట్టం, 1961 నిబంధనల ప్రకారం ఈ పన్ను వసూలు చేస్తారు. దీనిని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు నిర్వహిస్తుంది. కానీ భారతదేశంలో పన్ను రహిత రాష్ట్రం ఒకటి ఉందని మీకు తెలుసా? ఇక్కడ నివసించే ప్రజలు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదు. దానికి కారణం ఏమిటి?ఇది కూడా చదవండి: వినియోగదారురులకు శుభవార్త.. తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర!తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. వారికి రూ.5 లక్షలుఉత్తర భారతదేశంలోని సిక్కిం రాష్ట్రం పన్ను రహిత రాష్ట్రం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(%ఖీ%), ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 10(26) ప్రకారం.. ఈ రాష్ట్ర ప్రజలు వారి ఆదాయంతో సంబంధం లేకుండా ఆదాయపు పన్ను చెల్లించకుండా పూర్తిగా మినహాయింపు పొందారు.ఇది కూడా చదవండి: విద్యార్థులకు గుడ్‌న్యూస్.. నవంబర్ మొదటి వారంలో భారీగా సెలవులుసిక్కిం 330 సంవత్సరాలకు పైగా ఒక రాచరిక రాష్ట్రం పాలించిన రాష్ట్రం. 1975లో సిక్కిం భారతదేశంలో భాగమైంది. అయితే, భారతదేశంతో విలీనం అయినప్పటికీ సిక్కింలో పాత పన్ను వ్యవస్థనే కొనసాగుతోంది. రాష్ట్ర పన్ను మాన్యువల్ ప్రకారం.. రాష్ట్ర పౌరుడు తమ ఆదాయంపై కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అలాగే, సిక్కిం నివాసితులు భారతీయ సెక్యూరిటీలు, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేటప్పుడు పాన్ వివరాలను అందించాల్సిన అవసరం లేదు. అదే సమయంలో అద్దెతో సహా రాష్ట్రం వెలుపల నుండి వచ్చే ఆదాయం పన్నుకు లోబడి ఉంటుంది. సిక్కింలోని మహిళలు ఏప్రిల్ 1, 2008 తర్వాత సిక్కింలో శాశ్వత నివాసి కాని వ్యక్తిని వివాహం చేసుకుంటే వారు కూడా రాష్ట్ర పన్ను ప్రయోజనాలకు అర్హులు కారు. అదేవిధంగా, త్రిపుర, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, లడఖ్‌లోని గిరిజనులకు కూడా పన్నులు చెల్లించకుండా మినహాయింపు ఉంది.

# కేవలం 13 రోజుల్లోనే భారీగా తగ్గిన బంగారం ధర.. వెండి ఎంత తగ్గిందో తెలుసా?

